నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
సోమవారం 7, సెప్టెంబర్ 2026 16 పేజీలు

## యాదగిరికొండ పై పెరిగిన భక్తుల రద్దీ



2లో

# కాసుల్లేక కదలని బునాది గాని కాలువ

◆ రెండు దశాబ్దాలుగా ఎండిన ఆశలు

◆ తవ్విన కాలువల్లో చుక్క నీరు కరువు

◆ పరిహారం మాత్రం పెండింగ్





యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

కాలువ తవ్వారు.. గట్లు నిర్మించారు.. వంతెనలు కట్టారు.. కానీ రైతుల పొలాల్లోకి మాత్రం నీరు రాలేదు.రెండు దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న బునాదిగాని కాలువ కన్నీటి వ్యథ ఇది. ఒకప్పుడు 55.35 క్యూసెక్కుల నీటిని తరలిస్తూ వేలాది ఎకరాలకు సాగునీరు అందించాలన్న మహత్తర లక్ష్యంతో మొదలైన ఈ పథకం నేడు భూసేకరణ, పరిహారం, పెండింగ్ నిర్మాణాలు, నిధుల కొరత సమస్యల మధ్య చిక్కుకుంది. కాలువ కోసం రైతుల భూములు తీసుకున్నా.. అందుకు చెల్లించాల్సిన పరిహారంలో కోట్ల రూపాయలు ఇంకా పెండింగ్‌లో ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో సాగునీటి కొరతను తీర్చాలన్న లక్ష్యంతో బునాదిగాని కాలువకు రూపకల్పన చేశారు. మక్త అనంతారం వద్ద మూసీ నుంచి నీటిని మళ్లించి అడ్డగూడూరు మండలంలోని ధర్మారం చెరువు వరకు సుమారు 48 కిలోమీటర్ల మేర కాలువ నిర్మించాలన్నది ప్రణాళిక. 2006 ఏప్రిల్ 21న జీఓ ఆర్‌టీ నంబర్ 658 ద్వారా రూ.9.30 కోట్లను మంజూరు చేస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏప్రిల్ 24న ధర్మారం చెరువు వద్ద అప్పటి చిన్నతరహా నీటిపారుదల శాఖ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు శంకుస్థాపన చేశారు. కాలువ పూర్తయితే 55.35 క్యూసెక్కుల నీటితో సుమారు 55 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నది అప్పటి లక్ష్యం.కానీ కాలం మారింది.. ప్రభుత్వాలు మారాయి.. ప్రజాప్రతినిధులు మారారు.. అంచనా వ్యయం పెరిగింది.. పనుల రూపురేఖలు మారాయి.. అయినా రైతుల ఎదురు చూపులు మాత్రం మారలేదు.కాలువ పరిధిలోని బీబీనగర్, భువనగిరి, వలిగొండ, ఆత్మకూరు(ఎం), మోటకొండూరు, మోత్కూరు తదితర ప్రాంతాల్లో వివిధ దశల్లో పనులు చేపట్టారు. కొన్ని ప్రాంతాల్లో చెరువులకు నీరు చేరుతున్నప్పటికీ చివరి ఆయకట్టు వరకు నిరంతరాయంగా నీరు పారే పరిస్థితి ఇప్పటికీ ఏర్పడలేదు. ముఖ్యంగా ఆత్మకూరు, మోటకొండూరు, మోత్కూరు, అడ్డగూడూరు ప్రాంతాల్లోని రైతులు కాలువ పూర్తిస్థాయి ప్రయోజనాల కోసం సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు.

2లో

# ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి





**తీవ్రమవుతున్న ఎల్ నినో ప్రభావం**
**వర్షఋతువులో జాడ లేని వర్షాలు**
**రుతుపవనాలపై ప్రభావం చూపుతున్న ఎల్ నినో అడుగంటుతున్న భూగర్భ జలాలు**
**తగ్గిన వరి సాగు విస్తీర్ణం, తగ్గనున్న పంట దిగుబడి**

ప్రభాతవార్త, నడిగూడెం ప్రభాతవార్త:

శ్రావణ మాసాన్ని వర్షఋతువుగా పేర్కొంటారు. శ్రావణ మాసంలో ఆశించిన వర్షాలు కురుస్తాయని ప్రతి ఒక్కరూ భావించారు. వ్యవసాయ పనులు ముందుకు సాగుతాయని సంతోషపడ్డారు. వర్ష ఋతువులో కష్టాలు గట్టెకుతాయని ఆశించిన అన్నదాతకు నిరాశే ఎదురైంది. శ్రావణమాసం ప్రారంభమై 20 రోజులు గడిచిన వర్షాలు జాడ లేకుండా పోయాయి. వాతావరణం చల్లబడి అధిక వర్షపాతం నమోదవుతుందని ఆశించిన ప్రజలకు తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. భూగర్భ నీటిమట్టం రోజురోజుకు అడుగంటుతుంది. దీంతో సాగు, తాగునీటి సమస్య తీవ్రమోతుంది. వరి సాగు విస్తీర్ణం ఈ వానాకాలంలో తగ్గింది. పంట దిగుబడి కూడా తగ్గే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. కొందరు రైతులు క్రాఫ్ హాలిడే ప్రకటించారు. వ్యవసాయ పనులకు ఫుల్ స్టాప్ పెట్టి ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. నాలుగైదు రోజులుగా ఎండ తీవ్రతతో పాటు ఉక్క పోత అధికమైంది. ఉక్క పూతకు జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విద్యుత్తు వాడకం పెరిగింది. ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లేవారు కార్యాలయాల్లోనే ఉండాల్సిన పరిస్థి తి నెలకొంది. వాతావరణం లో మార్పుల ప్రభావంతో ఉ ష్ణో గ్ర త లం పెరగడం తద్వారా ఉబ్బ తీవ్రతరం కావడంతో జనజీవనం అస్తవ్యస్తంగా తయారైంది. శ్రావణ మాసంలో సైతం కూలర్లను ఏసీలను వినియోగించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎప్పుడు ఈ రకమైన పరిస్థితి శ్రావణమాసంలో కనిపించలేదని ప్రజలు పేర్కొంటున్నారు. సూపర్ ఎల్ నినో వచ్చేస్తుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ పేర్కొంది. సూపర్ ఎల్ నినో ప్రభావం 2027 ఫిబ్రవరి వరకు ఉంటుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. ఇకముందు ఈ ప్రభావము పెరగవచ్చని పేర్కొంది. దీంతో జనం ఆందోళన చెందుతున్నారు. ఎల్ నినో ప్రభావం కారణంగా కీలకమైన నైరుతి రుతుపవనాలపై ప్రభావం చూపుతుంది. వర్షాలు కురవకుండా అడ్డుపడుతుంది.

2లో

## ఉక్కపోతతో ఉక్కిరి బిక్కిరి

ఋతుపవనాలు బలహీనంగా ఉండడంతోపాటు వడగాల్పులు పెరుగుతుంటాయి. ఈ సంవత్సరం ఏర్పడ్డ ఎల్ నినో చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్రంగా ఉంటుందని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. పసిఫిక్ మహాసముద్ర ప్రాంతంలోని ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణ రీతిలో ఉండడం ఇందుకు కారణం అంటున్నారు. జూన్ మాసం నుండి ఉష్ణోగ్రతలను పరిశీలిస్తే పెరుగుతున్నాయి. భూగర్భ నీటిమట్టం సైతం అడుగంటుతుంది. భారతదేశంలో ఎల్ నినో ప్రభావం ఎక్కువగా ఉందని పేర్కొంటున్నారు. రానున్న రెండు మూడు నెలలు దేశవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతాయని అంతర్జాతీయ వాతావరణ సంస్థ సూచించింది. దీంతో భూగర్భ జలం మరింత అడుగంటక తప్పదు. తీవ్ర తాగునీటి సమస్య కూడా ఏర్పడుతుంది. వాతావరణ శాఖ అంచనాల మేరకు భూగర్భ నీటిమట్టం మైనస్ మీటర్లలోకి పడిపోయింది. సూపర్ ఎల్ నినో ప్రభావము భారతదేశంపై తీవ్రంగా చూపుతున్న నేపథ్యంలో రానున్న మూడు మాసాలలో పరిస్థితులను అంచనా వేసుకొని జనం ఆందోళన చెందుతున్నారు. రైతులు మాత్రం బోర్లు, వ్యవసాయ బావుల నిర్మాణం చేపట్టి పంటల సాగుపై దృష్టి సారించారు. భూగర్భ నీటిమట్టం అడుగంటుతున్న నేపథ్యంలో బోర్లు బావుల నుండి పూర్తిస్థాయిలో నీరు అందకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఎక్కువ శాతం మంది రైతులు బోర్ల నిర్మాణం చేపడుతున్న నేపద్యంలో నీటి అధిక వినియోగం కారణంగా భూగర్భ నీటిమట్టం తగ్గుతుంది. ఒకవైపు గృహ రంగం, మరోవైపు వ్యవసాయ రంగాలలో విద్యుత్ వినియోగం పెరగడంతో ఎలినినో ప్రభావం తీవ్రమవుతే విద్యుత్తు కూడా సక్రమంగా సరఫరా అయ్యే పరిస్థితి కనిపించడం లేదు. ఈ రెండు రంగాలపై విద్యుత్ ప్రభావం కూడా పడనుంది. విద్యుత్తు కోతలు విధిస్తారా అనే సందేహం ప్రజల్లో వ్యక్తం అవుతుంది. ఉదయం, రాత్రి వేళల్లో కూడా కూలర్లు, ఏసీలు వినియోగిస్తుండడంతో విద్యుత్ వినియోగం పెరిగింది. ఒకవైపు వ్యవసాయ రంగం మరోవైపు గృహ రంగాలలో విద్యుత్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్తు ఎలా ఉంటుందా అని ఆందోళన చెందుతున్నారు. ఈ వానాకాలంలో వరి సాగు విస్తీర్ణం కూడా 50!! తగ్గిపోయింది. పంట దిగుబడి తగ్గుతుంది. తద్వారా డిమాండ్ పెరగడంతోపాటు ధరలు కూడా పెరుగుతాయి. ఇప్పటికే సన్న బియ్యం ధర కిలో 80 రూపాయల పైచిలుకు పలుకుతుంది. వానాకాలం సీజన్ పూర్తి అయ్యేనాటికి 100 రూపాయలు దాటే అవకాశాలు లేకపోలేదు. ఆరుతడి పంటలు సాగు చేసినప్పటికీ తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో అన్నదాత నష్టపోతున్నారు. కందులు, పెసలు, వేరుశనగ, మొక్కజొన్న ధరలు కూడా చుక్కలనంటే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తీవ్ర వర్షాభావ పరిస్థితులు పంటల సాగు, తాగు సాగునీటి, వివిధ రకాల వస్తువుల ధరలపై తీవ్ర ప్రభావాన్ని భవిష్యత్తులో చూపనున్నాయి. ఈ సంవత్సరం ప్రజలు గడ్డు పరిస్థితులను ఎదుర్కోక తప్పదని అర్థమవుతుంది.

## యాదగిరికొండ పై పెరిగిన భక్తుల రద్దీ

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 06, (ప్రభాత వార్త ):**

యాదగిరిగుట్ట శ్రీలక్షి ్మ నార సింహస్వామి దేవస్థానం లో ఆదివారం భక్తులతో కిట కిటలాడింది. సెలవు దినం సందర్భంగా వచ్చిన సెలవు కారణంగాయాదగిరిగుట్టలో భక్తుల రద్దీ విపరీతంగా పెరి గింది. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్ల ను దర్శిం చుకుందామని వచ్చిన భక్తుల రద్దీతో దేవస్థానం నిండి పోయింది. భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిం దని దేవస్థానం అధికారు లు తెలిపారు. ఆలయ పరిస రాలు గర్భాలయం, క్యూ లైన్లు, ప్రత్యేక దర్శనం లైన్లు, ప్రసాద విక్రయశాల క్యూ లైన్లు, కొండ కింద గల విష్ణు పుష్క రిణి, సత్యనారా యణ వ్రత మండపం, అన్న దాన సత్రం, తదితర దేవ స్థాన ఆలయ పరిస రాల న్నీ భక్తులతో కిటకిట లాడా యి. స్వామి వారి పుష్కరి ణిలో భక్తులు పుణ్యస్నానా లు ఆచరించి స్వామి అమ్మ వార్లను దర్శించుకున్నారు. సెలవు దినం పురస్కరించు కొని భక్తులు ఉదయం నుంచి క్యూ లైన్లలో భక్తులు నిలుచున్నారు. స్వామి వారి దర్శనానికి సుమారు 5 గంటల సమయం పట్టిందని భక్తులు తెలిపారు. స్వామి అమ్మవార్ల ను సుమారు 85వేల మంది భక్తులు దర్శించు కున్నట్లు దేవ స్థానం అధికారులు తెలి పారు. సత్యనారాయణ వ్రత మండపం కళ్యాణకట్ట విష్ణు పుష్కరిణి తది తర ప్రాంతాలన్నీ భక్తులతో నిండి పోయాయి. భక్తులు స్వామి వారి దర్శనానికి మెట్ల మా ర్గాన కొండపైకి చేరుకున్నా రు. చిన్నారులు వృద్ధుల కోసం దేవస్థానం ప్రత్యేక బ్యాటరీల సహాయంతో నడిచే వాహనాలను దేవ స్థానం అందుబాటులోకి ఉండడం తో వీటి సహా యంతో కొండ పైన గల బస్టాండ్ వద్ద నుంచి స్వామి వారి తూర్పు రాజ గోపురం వరకు చేరుకున్నారు. మరో రెండు, మూడు రోజుల లో శ్రావణ మాసం పూర్తి అవుతుందని ఈ లోపే స్వామివారిని దర్శించు కుంటే ఎంతో విశేష పుణ్య ఫలితం ఉంటుందని భక్తుల నమ్మకం. భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని ముందే ఊహించిన దేవస్థానం భక్తుల కోసం ప్రత్యేకమైన ఏర్పాటు చేసిందని దేవస్థానం అధికారులు వెల్లడించారు.

## నాయకత్వం లక్షణాలు కలిగిన నాయకుడు జిట్టా బాలకృష్ణ రెడ్డిమాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**బీబీనగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త ఆగష్టు 6**

మలిదశ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి నాయకత్వ లక్షణాలు కలిగిన మహా నాయకుడని భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. బీబీనగర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి రెండవ వర్ధంతిని ఆదివారం జిట్టా అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా జిట్టా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని గల్లీ నుంచి ఢిల్లీ వరకు పరిచయం చేసి భువనగిరి నియోజకవర్గంలో ఉద్యమాన్ని ఉధృతలూగించిన గొప్ప నాయకుడు అని ఆయన లేని లోటు పూడ్చలేనిది అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అలుపెరుగని పోరాటం చేసిన నాయకుడని అన్నారు. ఆ రోజుల్లోనే ప్రజలు పడుతున్న బాధలను గమనించి గ్రామ గ్రామాన వాటర్ ఫిల్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయడం వాటిని చూసి నేను ఆదర్శంగా తీసుకున్నానని అన్నారు. ఆయన ఆశయాలకు సాధన కోసం యువత పాటుపడాలని



పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిట్టా బాలకృష్ణారెడ్డి సతీమణి జిట్టా సునీత, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్ల గారి శ్రీనివాస్ గుప్తా, నాయకులు చింతల లక్షీ ్మనారాయణ, సోమారం శంకర్, పిట్టల అశోక్, మంచాల రవికుమార్, కొమిరె శ్రీకాంత్, రామకృష్ణ, మద్దూరి జంగయ్య, చెరుకు భాస్కర్ గౌడ్, సామల ప్రవీణ్ రెడ్డి, గాండ్ల రవి, కనక బోయిన రాజ మల్లేష్, ఆల్వ మోహన్ రెడ్డి, పాశం శంకర్ రెడ్డి, కడెం సాయిలు, దేశం శ్రీకాంత్ గౌడ్, మీసాల నరసింహ్మా వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీజీ ఎంఎస్ ఉపాధ్యాయులకు శిక్ష రత్న అవార్డు

**నిడమనూరు ప్రభాతవార్త ఆగష్టు 6**



తెలంగాణ ప్రభుత్వ మోడల్ పాఠశాల మోడల్ పాఠశాల టీజీఎమ్ఎస్ నిడమనూరు మండల కేంద్రానికి చెందిన ప్రధానోపాధ్యాయులు బూరుగు నిర్మల, జై శ్రీనివాస్ రెడ్డికి విద్యారంగంలో విశేష కృషి చేసినందుకు, గాను వారి సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక శిక్షారత్న అవార్డు2026 పురస్కారం లభించింది. ఈ పురస్కారాన్ని హైదరాబాదులోని కన్యా శాంతివనం, హరి యూనివర్సిటీ లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో వారికి శిక్ష రత్న అవార్డు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో నిఖిల్ గుండా సూపర్ ఎఐ ఫౌండేషన్ చైర్మన్ హరి యూనివర్సిటీలో టైటిల్ స్పాన్సర్ స్టడీ మీడియా ఫౌండేషన్ 9 మీడియా ఆధ్వర్యంలో సూపర్త్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ మలిగిరెడ్డి నర్సిరెడ్డి వైస్ ఛాన్సలర్ హరి యూనివర్సిటీ ఛాన్సలర్ భూపాలపల్లి మహేష్ ప్రముఖుల చేతుల మీదుగా బూరుగు నిర్మల, జి శ్రీనివాస్ రెడ్డిలు నిత్యా రత్న ఈ అవార్డులు అందుకున్నారు. టీజీ ఎంఎస్ ప్రధానోపాధ్యాయులు బూరుగు నిర్మల,శ్రీనివాస్ రెడ్డిలకు నిత్య రత్నఅవార్డులు రావడం పట్ల ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి



**బీబీనగర్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్తా**

జ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పొట్ట వెంకటేష్ మాదిగ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి 63వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు పొట్ట వెంకటేష్ మాదిగ మాట్లాడుతూ యువత గొప్పగా చదువుకొని ఎదగాలని, మహనీయుల అడుగుజాడల్లో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు కాడిగళ్ల బాబురావు, వార్డు సభ్యులు బొడ్డు రజిత భాస్కర్, నాయకులు బుషపాక మల్లేష్, మద్దూరి నర్సింగరావు, చిన్నగల్ల లింగస్వామి, చిన్నగల్ల గణేష్, పంజాల శ్రీనివాస్ గౌడ్, చిన్నగల్లా దేవేందర్, శివగళ్ల బాలయ్య, దేవరకొండ రమేష్, మదన్ రావు, మంద శ్రీనివాస్, శివ గళ్ళ శివ మంద నందు, మొలగరం ముఖేష్, శివగల్లా భాను బత్తుల నవదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో జిట్టా పోరాటం చిరస్మరణీయం

**బీబీనగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్తా**



మలిదశ ఉద్యమ నాయకులు దివంగత జిట్టా బాలకృష్ణారెడ్డి ద్వితీయ వర్ధంతి సందర్భంగా బీబీనగర్ మండలం కేంద్రంలో జిట్టా బాలకృష్ణ రెడ్డి విగ్రహానికి పిఎసిఎస్ చైర్మన్ పొట్టోల్ల శ్యామ్ గౌడ్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిట్టా బాలకృష్ణ రెడ్డి తో తనకు ఉన్న జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో అతని పాత్ర చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ ఆట పాటలతో తెలంగాణ సంస్కృతిని దేశానికి గుర్తుకు చేశారని అన్నారు. యువత అతనిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం బాల్ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, సందిగారి బస్వయ్య, పంజాల శ్రీనివాస్ గౌడ్, పంజాల వెంకటేష్ గౌడ్, గడ్డం బాలకృష్ణ గౌడ్, తాళ్ల శ్రీనివాస్, టంటం రఘు, సామల ప్రవీణ్ రెడ్డి, బద్దం వాసుదేవ రెడ్డి, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, నివాస్ రెడ్డి, సిద్దగోని శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు , కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు ,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ శంకుస్థాపన పూజలు

**బీబీనగర్, ప్రభాతవార్త ఆగష్టు 6**

మండల పరిధిలోని గుర్రాల దండి గ్రామంలో నూతన నిర్మిస్తున్న శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ శంకుస్థాపనలో పూజల్లో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు పిట్టల అశోక్, గ్రామ సర్పంచ్ ధరావత్ గోపి నాయక్, ఉప సర్పంచ్ ధరావత్ శీను నాయక్, సేవలాల్ అధ్యక్షులు ధరావత్ చంద్రబాబు నాయక్, మాజీ సర్పంచ్ లాలూ నాయక్, మాజీ అధ్యక్షులు ధరావత్ బుచ్చపతి నాయక్, పాండు నాయక్, కవి నాయక్, మోహన్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్, వెంకటి, ధరావత్ రామకోటి, బానోతు శివ,బాలు, భరత్ నాయక్ రమేష్ గిరిజన గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ఇద్దరి అరెస్ట్

మహిళలు, మైనర్ల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

సి ఐ జి చర మందరాజు



**హుజూర్ నగర్ క్రైమ్, సెప్టెంబర్06, ప్రభాతవార్త :** చదువుకొనే పుస్తకం కోసం స్నేహితురాలి ఇంటికి వెలుతున్న ఓ మైనర్ బాలికను హత్యాచారం చేసిన ఘటనలో ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఆదివారం హుజూర్ నగర్ సర్కిల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సి ఐ జి. చరమందరాజు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో ఓ గ్రామంలోని ఓ మైనర్ బాలిక హోమ్ వర్క్ పుస్తకం కోసం తన స్నేహితురాలి ఇంటికి వెళుతుండగా అదే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు ఇంట్లోకి పిలిచి హత్యాచారం చేశారు. చాలా సేపటివరకు బాలిక ఇంటికి రాకపోవడంతో వెతుకుంటూ వెళ్ళిన కుటుంబ సభ్యులకు బాలిక ఎదురుపడి ఏడుస్తూ జరిగిన విషయం చెప్పింది . దీంతో కుటుంబసభ్యుల తో కలిసి వెళ్ళి హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు . కుటుంబసభ్యుల ఫిర్యాదు తో దర్యాప్తు చేపట్టిన పోలీసులు పరారీలో ఉన్న కాంపాటి విరామ్ అలియాస్ రాము, పాముల ఆకాష్ లను సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో వారి ఆచూకీ కనిపెట్టి అదుపులోకి తీసుకుని విచారణ అనంతరం ఇద్దరినీ పోక్సో చట్టం సహా సంబంధిత సెక్షన్ల తో కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్ కు తరలించినట్లు సి ఐ తెలిపారు .హుజూర్ నగర్ సర్కిల్ పరిధిలో మహిళలు, మైనర్ బాలికల పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సి ఐ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో ఎస్ ఐ చలికంటి నరేష్ , కానిస్టేబుళ్లు ప్రవీణ్,నూకతొట్టి వెంకన్న పాల్గొన్నారు .

# నేరాలు-దారుణాలు

## మహిళ న్యూడ్ ఫోటోలు చేస్తానంటూ వైరల్ అధికార పార్టీ నాయకుడి బెదిరింపులు.

**మఠంపల్లి. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:** మండలంలోని బక్క మంతుల గూడెం గ్రామానికి చెందిన అధికార పార్టీకి చెందిన నాయకుడు మహిళ న్యూడ్ ఫోటోలు తీసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తానంటూ బెదిరిస్తున్నాడని అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని గ్రామానికి చెందిన మహిళ బేత మోనిక ఆదివారం మఠంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది గ్రామానికి చెందిన చింతారెడ్డి విజయభాస్కర్ రెడ్డి గత కొన్ని రోజులుగా నన్ను మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని నిన్ను న్యూడ్ ఫోటోలు తీశానని అవి నా దగ్గర ఉన్నవని అవి సోషల్ మీడియాలో వైరల్ చేస్తానని బెదిరిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది ఇట్టి విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన పోలీసులు పట్టించుకోవడంలేదని నాకు న్యాయం చేయాలని ఆమె ఆరోపిస్తుంది. ఇదిలా ఉండగా ఇదే గ్రామానికి చెందిన చింతారెడ్డి శివ నాగిని తన భర్త భాస్కర్ రెడ్డిని ఆదివారం ఉదయం ఇదే గ్రామానికి చెందిన బేత రామ్మి రెడ్డి, భోగాల పద్మ, బేత మోనిక, కుందూరు సంధ్య, భోగాల మధుసూదన్ రెడ్డిలు పాత కక్షలతో మా ఇంటి మీదకు వచ్చి మా భర్తను కర్రలతో రాడ్లతో దాడి చేసి తలపై తీవ్ర గాయం చేశారని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మఠంపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మఠంపల్లి ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఆదివారం బక్క మంతుల గూడెం గ్రామానికి చెందిన బేత మోనిక గ్రామానికి చెందిన వ్యక్తి నన్ను వేధిస్తున్నాడని ఫిర్యాదు చేశారని అలాగే అదే గ్రామానికి చెందిన చింతా రెడ్డి శివ నాగిని మా ఇంటి మీద దాడి చేసి మా భర్తను గాయపరిచారని ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని కేసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

**డిండి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,** యాదగిరిగుట్టలో సెప్టెంబర్ 8, 9, 10 తేదీల్లో నిర్వహించనున్న అఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం డిండి మండల అధ్యక్షుడు కాంపల్లి ప్రవీణ్ పిలుపునిచ్చారు. ఆదివారం డిండి మండల కేంద్రంలోని ప్రజా కూడలిలో ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భం గా కాంపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ యువత హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏఐవైఎఫ్ మహాసభల్లో మండల పరిధిలోని యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం, 12 ఏళ్ల పాలనలో హామీలను విస్మరించి లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెడుతోందని ఆరోపించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తోందని, వెంటనే పూర్తిస్థాయి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు స్పందించి హామీలను నెరవేర్చకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# మంత్రి సీతక్క ఆధ్వర్యంలో పల్లె ప్రగతి సదస్సు..



**కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,** హైదరాబాద్ గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో నిర్వహించిన సమర్థ నాయ కత్వంతో పల్లె ప్రగతి రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలానికి చెందిన సర్పంచ్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని పందెనపల్లి గ్రామ సర్పంచ్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునికుంట్ల గ్రామ సర్పంచ్ గుల్లి నరేష్ ఈ సదస్సుకు హాజరై పంచాయతీరాజ్ బలోపేతం, పల్లెల సుపరిపాలనపై నిర్వహించిన చర్చల్లో భాగస్వాములయ్యారు. సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సీతక్క మాట్లాడుతూ సమర్థ వంతమైన నాయకత్వంతోనే పల్లెల ప్రగతి సాధ్యమవుతుందన్నారు.ఈ సంద ర్భంగా కట్టంగూర్ మండల సర్పంచులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, గుల్లి నరేష్ మాట్లాడుతూ మంత్రి సీతక్క దిశానిర్దేశం, నాయకత్వ పటిమపై ఇచ్చిన సూచనలు తమకు ఎంతగానో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. సదస్సులో లభించిన అవగాహనతో తమ గ్రామాలైన పందెనపల్లి, మునికుంట్లలో మరింత మెరుగైన పాలన అందించి, ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు.

# విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి

రైతు లింగారెడ్డి కి విద్యుత్ షాక్..

ప్రమాదం అని చెప్పిన పెడచెవిన పెట్టిన విద్యుత్ అధికారులు





**శాలిగౌరారం సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త)** విద్యుత్ షాక్ కి గురై పాడి గేదే మృతి చెందిన సంఘటన మండలంలోని పెరిక కొండారం గ్రామంలో చోటు చేసుకుంది. దీని విలువ సుమారు 1,50,000 ఉంటుందని బాధితులు తెలిపారు. ఈ ఘటనలో గేదె యజమాని రైతు కంకణాల లింగారెడ్డి కూడా విద్యుత్ షాక్ కు గురై అస్వస్థతకు గురయ్యారు. ప్రమాదం గ్రామ సమీపంలో జరగడంతో గమనించిన గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందజేసి షాక్ కి గురైన లింగారెడ్డిని 108 లో నకిరేకల్ ఆసుపత్రికి తరలించారు. వివరాల్లోకి వెళితే రైతు లింగారెడ్డి తన పాడి గేదె తో తమ వ్యవసాయ పనుల నిమిత్తం వ్యవసాయ బావి దగ్గరికి వెళుతున్న క్రమం లో కరెంట్ స్తంభం ఎర్త్ వైర్ కి విద్యుత్ సరఫర ఆవడంతో ప్రమాదానికి గురైనట్లు తెలిపారు. పలుమార్లు విద్యుత్ అధికారులకు ఇట్టి కరెంటు స్తంభం ప్రమాదకరంగా ఉందని చెప్పిన పెడచెవిన పెట్టిన విద్యుత్ అధికారులు అంటూ స్థానికులు మండిపడ్డారు. విద్యుత్ తీగలు, విద్యుత్ స్తంభాల విషయంలో సంబంధిత అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఏఈ,డిఈ లకు గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

# నేడు కట్టంగూరులో ఏకాదశి మహాయజ్ఞం

**కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,** నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో ఏకాదశి తృతీయ వార్షిక మహాయజ్ఞాన్ని సోమవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి రామడుగు శ్రీనివాస శర్మ తెలిపారు. ఉదయం 9.30 గంటలకు యజ్ఞ కార్యక్రమం ప్రారంభ మవుతుందని పేర్కొన్నారు. యజ్ఞంలో పాల్గొని పూజా కార్యక్రమంలో కూర్చోవాలనుకునే భక్తులు తమను సంప్రదించాలని కోరారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు.

# ఎస్ సి వర్గీకరణతో సమానత్వ సాధనకు దోహదం

**నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** ఎస్ సి వర్గీకరణతో దళిత సమాజంలో సమానత్వ సాధనకు దోహదపడుతుందని ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి అరుణ్ కుమార్ అన్నారు, ఆయన ఆదివారంనేరేడుచర్ల మండలం చిల్లపల్లి ఎం ఎస్ పి, నూతన గ్రామ కమిటీ ఎన్నిక సమావేశంలో మాట్లాడుతూ ఎస్ సి వర్గీకరణ సాధించడం ద్వారా దళిత సమాజంలో ఎన్నో సంవత్సరాలుగా అంతరగంగ పేరుకు పోయిన అసమానతలు క్రమంగా తొలగి పోయా యని అన్నారు. ఇప్పటివరకు అవకాశాలకు నోచుకోని మాల మాదిగ తదితర ఎస్ సిఉపకులాలు వర్గీకరణ ద్వారా విద్య ఉద్యోగ రంగాలలో సుము చిత అవకాశాలు లభించే పరిస్థితి ఏర్పడు తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ పిగ్రామ శాఖ అధ్యక్షుడు మాతంగి బిక్షం, అధికార ప్రతినిధి కడప ప్రసాద్, ప్రధాన కార్యదర్శి పాతకోటి గంగరాజు, కార్యదర్శి పరంగి మైసయ్య , ఉపాధ్యక్షులు నన్నె పంగా బంగారు, కార్యదర్శి మాతంగి సైదులు, ప్రచార కార్యదర్శి నన్నెపంగా మునలయ్య, సహాయ కార్యదర్శి పాతకోటి రామయ్య , కార్యవర్గ సభ్యులు మాతంగి సైదులు ఇరుగు రవి మాతంగి సన్నీ బట్టు సైదులు ఇరుగు లింగయ్య నన్నెపంగా కిరణ్ నన్నెపంగా గిరి తదితరులుపాల్గొన్నారు.



## అభివృద్ధిలో దూసుకుపోతున్న నియోజకవర్గాలు

నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండల పరిధిలో జరుగుతున్న ఆర్ 9 లిఫ్ట్ పనులు రాష్ట్ర భారీ నీటు పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ గజమాలలతో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే గా మంత్రిగా, ఎంపీగా, మాజీ పిసిసి అధ్యక్షుడిగా 32 సంవత్సరాలుగా అవినీతిలేకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని అన్నారు. రోజుకు 18 గంటలు రైతుల కోసం విద్యార్థుల కోసం అనునిత్యం అభివృద్ధి కోసం భావితరాల బాగు కోసం శ్రమిస్తూ సన్న బియ్యం, రేషన్ కార్డులు, ప్రాజెక్టులు, రోడ్లు ,నవోదయ ఇంటిగ్రేటెడ్ స్కూల్ లు, వంద పడకల ఆసుపత్రి ,నూతన కోర్టు భవనం ,ఎత్తిపోత పథకాలు, లిఫ్ట్ ఇరిగేషన్ ,సబ్ స్టేషన్ లు తదితర అభివృద్ధి పనులను చేపట్టి రెండు నియోజకవర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడుపుతున్న ఘనత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి లకే



దక్కుతుందని తిరుపతమ్మ అన్నారు. వారి నాయకత్వంలో రెండు నియోజకవర్గాలు మరింత అభివృద్ధి చెంది రాష్ట్రంలో నెంబర్ వన్ స్థానంలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మొక్క బిక్షపతి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, వార్డ్ మెంబర్ లు దున్న శ్రీకాంత్, షేక్ నజియా రియాజ్, కృష్ణానగర్ సర్పంచ్ బేతంలలిత రాంరెడ్డి ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను , మాజీ వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, కాసాని శివలింగం, బాణాల నాగరాజు, గోపి రెడ్డి లక్ష్మ్మరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు సూరగని భద్రజి గౌడ్, నడిగూడెం యూత్ అధ్యక్షులు పల్లపు గోపాల్ , భారీ వెంకన్న, సూరగని వేంకటేశ్వర్లు, ధరవత్ రాము నాయక్ ,బానోత్ సైదా నాయక్, అలావుల రామారావు, సాయి బాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.




## చెరువులకు నీరు విడుదల చేయిస్తా



నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎల్.34 ఎత్తిపోతల పథకం ద్వారా మండల కేంద్రమైన నడిగూడెం చౌదరి చెరువు, సారంగేశ్వర చెరువులను నింపి తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ ఆదివారం ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డికి విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ జిల్లా అధికారి రాంప్రసాద్ కు పరిస్థితిని ఎమ్మెల్యే వివరించారు. నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఈ క్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ ఇరిగేషన్ శాఖ అధికారులను కలిసి పరిస్థితిని తెలియజేశారు. ఆపరేటరు లేకపోవడంతో నీటి విడుదల చేయలేదని చెరువులు ఎండిపోయే పరిస్థితికి వచ్చిన నేపథ్యంలో ఆపరేటర్కు అయ్యే ఖర్చులు తాను భరిస్తానని తిరుపతమ్మ నీటిపారుదల శాఖ అధికారి రాంప్రసాద్ కు తెలిపారు. నీరు విడుదల చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. సాగర్ నీటితో చెరువులను నింపితే ముందుగా తాగునీటి సమస్య తీరుతుంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్న శ్రీకాంత్, షేక్ నజియా రియాజ్, కాంగ్రెస్ నాయకులు గుండు శ్రీనివాస్, కాసాని శివలింగం, పల్లపు గోపాల్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మాదాసు జ్యోతి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్

అనంతగిరి సెప్టెంబర్ 07 ప్రభాతవార్త :

మండల పరిధిలోని త్రిపురవరం గ్రామ సర్పంచ్ మాదాసు జ్యోతి కుటుంబాన్ని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరామర్శించారు.ఇటీవల అనారోగ్య కారణంగా సర్పంచ్ భర్త మాదాసు కృష్ణ తండ్రి వీరయ్య అనారోగ్య కారణంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆదివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరయ్య మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.మాదాసు కృష్ణ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విశిష్ట సేవలకు శిక్షా రత్న పురస్కారం

నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సివిక్స్ లెక్చరర్ గా పనిచేస్తున్న డాక్టర్ కొల్లు శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మక "శిక్షా రత్న" అవార్డు లభించింది.గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని కాన్హా శాంతి వనం వేదికగా నిర్వహించిన కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి , హరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం. నర్సి రెడ్డి సమక్షంలో డాక్టర్ శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. ఆయన ప్రస్తుతం రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాగే ఎ1 జిల్లా కోఆర్డినేటర్‌గా, ఇన్నోవేటివ్ టీచింగ్ ట్రైనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ తోటి అధ్యాపకులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు.అదేవిధంగా విద్యార్థులు , యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, ఆధునిక బోధనా పద్ధతుల ప్రోత్సాహం, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి, సామాజిక అవగాహన కార్యక్రమాల్లో శ్రీనివాస్ చేస్తున్న సేవలను గుర్తించినందుకు విద్యార్థులు, అధ్యాపకులు మిత్రులు హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని అవార్డులను పొందాలని ఆకాంక్షి ంచారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్, లెక్చరర్లు శ్రీనివాస్ ను అభినందించారు.

## రామాపురంలో బోనాల పండుగ



నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:

మండలంలోని రామాపురం గ్రామంలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా బోనాలను ఎత్తుకొని గ్రామ వీధుల గుండా ఊరేగింపు గా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకున్నారు. మొక్కులు తీర్చుకున్నారు. కానుకలు సమర్పించారు. వర్షాలు మంచిగా కురవాలని పంటలు బాగా పండాలని ముత్యాలమ్మ దేవతను ప్రార్థించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఘనంగా భక్తిశ్రద్ధలతో బోనాల పండుగ జరుపుకున్నారు.

## రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతలతో అనంతగిరి రైతుల కల సాకారం

అనంతగిరి సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:



మండల పరిధిలోని శాంతినగర్ సమీపంలో రూ.54 కోట్లతో నిర్మాణంలో ఉన్న రాజీవ్ శాంతినగర్ ఎత్తిపోతల పథకం పనులను రాష్ట్ర నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు.ఆయన వెంట కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఉన్నారు.పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని,త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎత్తిపోతల పథకం పూర్తయితే అనంతగిరి మండలంలోని వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని,రైతుల చిరకాల కోరిక నెరవేరుతుందని అన్నారు.గత ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పట్టించుకోలేదని,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనికి ప్రత్యేక నిధులు కేటాయించి పనులు వేగవంతం చేశామని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న సేవలను వివరిస్తూ తమది రైతు ప్రభుత్వమని,రైతు సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు.రైతు రుణమాఫీని రూ.2 లక్షల వరకు పూర్తి చేశామని,రైతు భరోసా కింద ఏటా ఎకరాకు రూ.12 వేలు అందిస్తున్నామని,వరికి రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు.సన్న వడ్లకు అదనపు బోనస్,ఉచిత కరెంటు,విత్తనాలు,ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,ఎస్పీ నర్సింహా,డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,ఇరిగేషన్ సీఈ నాగభూషణం,వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగ్యారెంటీల అమలులో విఫలం

నడిగూడెం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, కోదాడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సూచనలతో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఏడు రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని పారిశుధ్య పరిస్థితులపై నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలతో పాటు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గ్రామాలలో పారిశుధ్య పరిస్థితులు పూర్తిగా అధ్వానంగా మారాయని ఆయన ఆరోపించారు. గ్రామాల్లోబావులు,వాగులో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం పేరుకుపోవడంతో పాటు మురుగునీరు నిల్వ ఉండి దుర్వాసన వస్తోందని, దీంతో వాగు పరిసర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.పారిశుధ్య లోపాల కారణంగా దోమల బెడద పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాలలో తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టి, చెత్తాచెదారాన్ని తొలగించాలని, దోమల నివారణకు దోమల మందు పిచికారీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల పారిశుధ్య నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ కార్యదర్శి కాసాని సతీష్, ఎస్.కె. జలీల్, శ్రీరాముల శేషు, ఎస్.కె. గౌస్, దున్నా రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్బీసీ,వరద కాలువల నీటితో చెరువులు,కుంటలు నింపాలి

**హాలియా, ప్రభాతవార్త సెప్టెంబర్6**



నల్గొండ జిల్లా ప్రజలకు, పశువులకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఎస్ఎల్బీసీ,వరద కాలువల నీటితో పరిధిలోని చెరువులు,కుంటలను తక్షణమే నింపాలని రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కూన్ రెడ్డి నాగిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లా ప్రజల తాగునీటి అవసరాల కోసం ఎస్ఎల్బీసీ,వరద కాలువలకు అధికారులు నీటిని విడుదల చేసినప్పటికీ,ఆ నీటిని చెరువులు,కుంటల్లోకి మళ్లించకపోవడంతో ఆశించిన ప్రయోజనం నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం,నీటిపారుదల శాఖ అధికారులు కేవలం నీటిని విడుదల చేసి చేతులు దులుపుకోకుండా,సొంత పర్యవేక్షణలో నీరు చెరువులు, కుంటలకు చేరేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరారు. ఎండ తీవ్రతతో జిల్లాలో ప్రజలతో పాటు పశువులకు తాగునీటి ఎద్దడి పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి,ఎస్ఎల్బీసీ,వరద కాలువల కింద ఉన్న చెరువులను నీటితో నింపేలా తక్షణ ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పల్ రెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

**హాలియా ప్రభాతవార్త ,సెప్టెంబర్6**




పేద,ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ,వారిలో క్రమశిక్షణ,నైతిక విలువలను పెంపొందించడంలో పల్ రెడ్డి ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని హాలియా మున్సిపల్ ఛైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.ఆదివారం హాలియాలోని విశ్రాంతి ఉద్యోగుల భవన్ లో పల్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ట్యూటర్లు, కోఆర్డినేటర్ల సమీక్షా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతో పాటు నిత్య జీవితంలో క్రమశిక్షణ ఎంతో కీలకమని,ఫౌండేషన్ అందిస్తున్న ప్రోత్సాహం ఎందరో పేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తోందని ప్రశంసించారు.ఫౌండేషన్ ఛైర్మన్ శాంతి మాట్లాడుతూ,సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో,ముఖ్యంగా తెలుగు,ఇంగ్లీష్,గణిత అంశాల్లో ప్రాథమిక నైపుణ్యాలు (బేసిక్స్) నేర్చుకునేలా ట్యూటర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. స్థాయికి తగినట్లుగా బోధిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను నిరంతరం పెంపొందించాలని కోరారు.అనంతరం ఫౌండేషన్ డైరెక్టర్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుపై భయం కాకుండా ఆసక్తి పెరిగేలా ఇష్టపూర్వక బోధనా పద్ధతులను అవలంబించాలని తెలిపారు..కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్లు శేఖర్, రమేష్ రెడ్డి,రిజ్వాన్ బాబా, సునీత,నరసింహా,లింగస్వామి ట్యూటర్లు పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్‌లో ఘన విజయం

**హాలియా, ప్రభాతవార్త సెప్టెంబర్6**



జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నకిరేకల్ వేదికగా నిర్వహించిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ పరీక్షల్లో హాలియా పట్టణానికి చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు.తెలంగాణ చీఫ్ ఇన్‌స్పెక్టర్ రాపోలు సుదర్శన్ పర్యవేక్షణలో అత్యంత కఠినంగా జరిగిన ఈ గ్రేడింగ్ పరీక్షల్లో విద్యార్థులు తమ మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలతో విన్యాసాలు చేసి తదుపరి స్థాయి బెల్ట్‌లను కైవసం చేసుకున్నారు.ఈ పరీక్షల్లో విశేష ప్రదర్శన కనబరిచిన ఉమైమా అతుఫా హుదా,నిఖిలేష్,శివ పార్థు బ్లూ బెల్ట్‌ఖి సాధించగా షేక్ అఫ్ఫాన్ హాది,యశ్వంత్, మోక్షి త్ ఖిగ్రీన్ బెల్ట్‌ఖి దక్కించుకున్నారని కోచ్ సెన్సాయ్ వెంకట్ వెల్లడించారు. అబ్దుల్ వహాబ్ జూనియర్ రెడ్ బెల్ట్‌ఖి సాధించి సత్తా చాటారని తెలిపారు.చిన్న వయసులోనే కరాటేలో శిక్షణ పొంది,ఉన్నత స్థాయి బెల్ట్‌లకు ఎంపికైన విద్యార్థులను తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి ప్రాంతానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షి ంచారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం



**పెద్దవూర సెప్టెంబర్ 6 ప్రబాత వార్త**

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ ఇంచార్జ్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దుర్మార్గపాలన పై పెద్దవూర మండల కేంద్రంలో 6 గ్యారంటీల బాకీ కార్డును పంచుతూ పారిశుద్ధం పై కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అబద్ధపు హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య , ఎస్టి సెల్ అధ్యక్షుడు రమావత్ రవి నాయక్, యువత అధ్యక్షుడు మెండే సైదులు యాదవ్, సర్పంచులు అంజిరెడ్డి,లక్ష్మణ్ యాదవ్, మాజీ సర్పంచ్ జనపాటి శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, శశిధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, హరి నాయక్, శ్రీనివాస్ చారి, సీతారాం నాయక్, మన్నెం రాము, మధు, నడ్డి సత్యం, శ్రీనివాస్ రెడ్డి మధు, యాదయ్య గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం.



**త్రిపురారం,సెప్టెంబర్ 6. ప్రభాతవార్త:.**

అమలకు సాధ్యం కానీ అసంబద్ధమైన హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో పూర్తిగా విఫలమైందని ట్రై కార్ మాజీ చైర్మన్ ఇస్లావత్ రాం చందర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనను నిరసిస్తూ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంతో పాటు,బాబు సాయి పేట గ్రామంలో పార్టీ నాయకులతో కలిసి బాకీ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలతో 420 హామీలతో 13 డిక్లరేషన్ ల తో ప్రజలనుమభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందన్నారు. గత పది ఏళ్ల బారాస ప్రభుత్వంలో రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. నాగార్జునసాగర్ లో ఒక పంటకు సరిపడా నీళ్లు ఉన్నప్పటికీ సాగర్ ఆయకట్టు పరిధిలో బోర్లు, చెరువులు, కుంటల కింద వేసిన పంటలు కాపాడేందుకు సాగునీరు విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. పోతిరెడ్డిపాడు వెలిగొండ ద్వారా నీటి దోపిడీకి పాల్పడుతున్న ఆంధ్రను అడ్డుకోలేక అసమర్థ పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో మళ్లీ కెసిఆర్ పాలన ప్రజలు కోరుకుంటున్నం దున వివిధ స్థాయిలో ఉన్న పార్టీ నాయకులందరూ సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దదేవులపల్లి సర్పంచ్ గుండెబోయిన వెంకటేశ్వర్లు యాదవ్, నాయకులు బైరం కృష్ణ, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,దస్తగిరి, సుధాకర్ రెడ్డి, క లకొండ వెంకటేశ్వర్లు, రాయి నబోయిన వెంకటేశ్వర్లు, నగిరి శ్రీను, కోటిరెడ్డి, చందు నాయక్, తదితరులున్నారు.




## విద్యారంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా తూడి వెంకట్ రెడ్డికి ఘన సత్కారం



**పెద్దవుర సెప్టెంబర్ 6 ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పెద్దవూర మండలం ఏనె మీదిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు తూడి వెంకట్ రెడ్డి ఎంపికై, సెప్టెంబర్ 5న గురుపూజా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవార్డును అందుకున్నారు.కొడంగల్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి గురుపూజా దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి శ్రీమతి యోగితారాణా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ నవీన్ నికోలస్, ఐఏఎస్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా తూడి వెంకట్ రెడ్డి ఈ అవార్డును స్వీకరించారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీ అద్దంకి దయాకర్, వివిధ విశ్వవిద్యాలయాల వైస్‌చాన్స్‌లర్లు, అధ్యాపకులు, ఆచార్యులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన తూడి వెంకట్ రెడ్డిని టీచర్ ఏంఎల్ సి శ్రీ శ్రీపాల్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యాభిమానులు తమ హర్షం వ్యక్తం చేశారు

## శిక్షారత్న అవార్డు 2026 కు ఎంపికైన డాక్టర్ రెవరెండ్ సిస్టర్ లలితా శ్యామ

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త**

సెప్టెంబర్ 6 హిల్ కాలని సెయింట్ జోసెఫ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ రెవరెండ్ సిస్టర్ లలితా శ్యామల తమ విద్యా,భోధన,కోచింగ్, శిక్షణ, మెంటర్షిప్, అకడమిక్ లీడర్షిప్ రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతూ, విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటను వేస్తున్న తరుణంలో సూపర్ ఎఐ, స్టడీ9 మీడియా, హ్యారి యూని వర్సిటీ వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన శిక్షారత్న అవార్డు 2026 కు ఎంపికయ్యారు. వీరిని ఉవ




బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమం
పెద్దవూర సెప్టెంబర్ 6 ప్రబాత వార్త
బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు బిఆర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ ఇంచార్జ్, నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దుర్మార్గపాలన పై పెద్దవూర మండల కేంద్రంలో 6 గ్యారంటీల బాకీ కార్డును పంచుతూ పారిశుద్ధం పై కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరిని ప్రజలకు పెద్దవూర మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతపల్లి సర్పంచ్ జటావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో వివరించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అబద్ధపు హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు పెద్దవూర మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య , ఎస్టి సెల్ అధ్యక్షుడు రమావత్ రవి నాయక్, యువత అధ్యక్షుడు మెండే సైదులు యాదవ్, సర్పంచులు అంజిరెడ్డి,లక్ష్మణ్ యాదవ్, మాజీ సర్పంచ్ జనపాటి శ్రీనివాస్ యాదవ్, ఉప సర్పంచ్ ఎల్లయ్య, శశిధర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు చెన్ను వెంకట్ రెడ్డి, హరి నాయక్, శ్రీనివాస్ చారి, సీతారాం నాయక్, మన్నెం రాము, మధు, నడ్డి సత్యం, శ్రీనివాస్ రెడ్డి మధు, యాదయ్య గౌడ్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

ాధ్యాయ దినోత్సవం సంద ర్భంగా ఆదివారం హ్యారి యూనివర్సిటీ, కన్హా శాంతి వనం, హైదరాబాద్ నందు తెలంగాణ స్టేట్ హైయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాల కిష్టా రెడ్డి చేతుల మీదుగా అవార్డును అందచేసి ఘనంగా సన్మానించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు అభినందనలు తెలియజేశారు.

## కిట్స్ ఆ చార్యుడు డాక్టర్ వీర్లపాటి రామయ్యకు ఉత్తమ ఇంజనీరింగ్ ఉపాధ్యాయ పురస్కారం

**నల్లగొండ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా), తెలంగాణ స్టేట్ సెంటర్ ఆధ్వర్యంలో వరంగల్ కిట్స్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) విభాగం ఆచార్యులు ప్రొఫెసర్ డాక్టర్ వీర్లపాటి రామయ్యకు ఉత్తమ ఇంజనీరింగ్ ఉపాధ్యాయ అవార్డు 2026 లభించింది. విద్యాబోధన, పరిశోధన, పరిపాలనా రంగాల్లో 32 సంవత్సరా లకు పైగా ఆయన అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సతీమణి, కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద ఉత్తమ్ పద్మావతి చేతుల మీదుగా ప్రొఫెసర్ డాక్టర్ వీర్లపాటి రామయ్య, కర్నాటి ఉమా మహేశ్వరి దంపతులకు ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. డాక్టర్ రామయ్య గతంలో సీఈ ఈఆర్ఐ పిలానీలో సైంటిస్ట్‌గా సేవ లందించారు. కాకతీయ యూనివర్సిటీ ఈఈఈ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా (20042014) బాధ్యతలు నిర్వర్తించడమే కాకుండా, కిట్స్ వరంగల్‌లో పలు కీలక పదవుల ను అలకరించారు. ఇప్పటివరకు 32కు పైగా అంతర్జాతీయ పరిశోధనా పత్రాలను సమర్పించిన ఆయన, పరిశ్రమలువిద్యాసంస్థల మధ్య అనుసంధానాన్ని పెంపొం దించడంలో ప్రధాన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ తెలంగాణ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ రమణ నాయక్ బానోతు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ వి. బాలకిష్టారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థుల సంఘం శతాబ్ది ఉత్సవాల కమిటీ చైర్మన్ ఎ.శ్యామ్ మోహన్, ఉస్మానియా ఈసీ మెంబర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు

### - ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్

**చిట్యాల రూరల్, సెప్టెంబరు 5, ప్రభాతవార్త :**





తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్ణయించబడుతుందని సౌమ్య విద్యామందిర్ (ఎస్‌వీఎం) పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయకుమార్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ విజయకుమార్ మాట్లాడుతూ అజ్ఞానం అనే చీకటి నుంచి విద్యార్థులను జ్ఞాన వెలుగులోకి తీసుకువచ్చే వారే గురువులని అన్నారు. సమాజంలో గురువులకు ఉన్న గౌరవం మరెవరికీ లేదని పేర్కొన్నారు. కాలానుగుణంగా మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంతో పాటు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించేలా వారి భవిష్యత్తును తీర్చి దిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడంలో గురువుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, మునుకుంట్ల స్వాతి, గండమల్ల చర్విత, రేగులగడ్డ ప్రశాంతి, సురోజు హర్షిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లేశంను సత్కరించిన ఉత్తమ రైతు ఠాగూర్ స్వరం పాల్ సింగ్

**రాజాపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం ను ఉత్తమ రైతు ఠాగూర్ స్వరణ్ పాల్ సింగ్ సన్మానం సన్మానించారు. హైదరాబాద్లోని జి.ఎం.ఎస్. ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి పద్మశ్రీ పురస్కార గ్రహీత, ప్రముఖ ఆసు యంత్ర ఆవిష్కర్త చింతకింది మల్లేశం ముఖ్య అతిథిగా హాజరు కాగా ఈ సందర్భంగా స్వరణ్ పాల్ సింగ్ చింతకింది మల్లేశం ని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. తెలంగాణకు చెందిన చింతకింది మల్లేశం సాధారణ చేనేత కుటుంబం నుంచి ఎదిగి, తన తల్లి చేనేత పనిలో పడుతున్న కష్టాలను చూసి చేనేత కార్మికుల శ్రమను తగ్గించాలనే సంకల్పంతో ్లక్ష్మీ ఆసు యంత్రం్..ను రూపొందించారని, సంప్రదాయంగా గంటల తరబడి చేతులతో చేయాల్సిన ఆసు ప్రక్రియను యాంత్రీకరించడం ద్వారా చేనేత కార్మికులు, ముఖ్యంగా మహిళల శారీరక శ్రమను గణనీయంగా తగ్గించారన్నారు. సాంకేతిక విద్య పెద్దగా లేక పోయినా, పట్టుదల, పరిశీలన, సృజనాత్మక ఆలోచన, నిరంతర ప్రయోగాలతో ఎన్నో సంవత్సరాలు శ్రమించి ఈ అద్భుతమైన ఆవిష్కరణను సాధించారు. ఆయన ఆవిష్కరణ చేనేత రంగంలో విశేష మార్పుకు దోహదపడటమే కాకుండా, గ్రామీణ ప్రతిభ, స్వయంకృషి, పట్టుదలకు దేశవ్యాప్తంగా ఒక గొప్ప ఉదాహరణగా నిలిచింది. చేనేత రంగానికి ఆయన చేసిన విశిష్ట సేవలు, అసాధారణ ఆవిష్కరణకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2017లో పద్మశ్రీ పురస్కారంతో శ్రీ చింతకింది మల్లేశం ని సత్కరించిందని స్వరన్ పాల్ అన్నారు.్సామాన్య కుటుంబం నుంచి వచ్చి తన ఆలోచన, పట్టుదలతో లక్షలాది చేనేత కార్మికులకు ఉపయోగపడే ఆవిష్కరణను అందించిన చింతకింది మల్లేశం జీవితం ప్రతి ఒక్కరికీ, ముఖ్యంగా యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం" అని కొనియాడారు. పద్మశ్రీ చింతకింది మల్లేశం్ని కలుసుకుని, ఆయనను ఘనంగా సన్మానించడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందని స్వరణ్ పాల్ సింగ్ తెలిపారు.

## ఆత్మకూరు ఎం మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ కు ఉత్తమ సేవా అవార్డు

**ఆత్మకూరు ఎం సెప్టెంబర్ 6 ప్రభాత వార్త**



మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరు మాజీ సర్పంచ్ బీ సు చందర్ గౌడ్ కు హైదరాబాదులోని రవీంద్ర భారతిలో ఉపాధ్యాయ దినోత్సవం, సందర్భంగా మాతృదేవో భవ సత్యంగు సావిత్రిబాయి, ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ, ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అతనికి సేవా కార్యక్రమాలు కు గుర్తింపుగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా చందర్ గౌడ్ మాట్లాడుతూ సేవలను గుర్తించి అవార్డు అందించినందుకు మాజీ గవర్నర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా మరెన్నో కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు సేవ చేస్తానని ఆయన పేర్కొన్నారు.




## బీరప్ప యువజన సంఘం ఆధ్వర్యంలో సత్కారం

**రాజాపేట సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



రాజాపేట మండలం బొందుగుల బీరప్ప యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సభ్యులకు గొంగళి వస్త్రాలతో సత్కారం చేశారు. కుల గురువు బీరప్ప అక్క మహంకాళి బోయుడు బొగన్నకి కురుమల ఉనికి అయిన గొంగడి కండువా వస్త్రం సమర్పించారు. సభ్యులు గొంగళి వస్త్రంతో బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కండువా దాతలు మర్ల శ్రీశైలం, మూడవ వార్డు సభ్యులు మర్ల రమేష్, ఫ్లెక్సీ దాత బాల్ద శ్రీకాంత్ లకు సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

## సాగు బావి మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

**ఆత్మకూరు ఎం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో సాగు బావి మైసమ్మ దేవాలయంలో ఆదివారం నాడు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులంత రైతులు చెట్ల కిందికి దగ్గరికి వెళ్లి అమ్మవారికి అమ్మవారిని బోనాలు సమర్పించి వనవాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని చల్లంగా చూసి వర్షాలు పడాలని పేర్కొన్నారు. ఆత్మకూర్ గ్రామ ప్రజలు, రైతులను ఎల్లప్పుడూ చల్లగా చూడాలని ఎల్లి నీవ ప్రభావం వల్ల రైతులు సాగు చేసుకున్న పంటలు ఎండిపోతున్నాయని, పూజలు నిర్వహించారు. వర్షాలు లేక రైతులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటివరకు అయిన వరి చేను ఎండిపోయాయని వరుణుడు కరుణించాలని,వర్షాలు కురిపించి మా రైతులను పంటలను కాపాడాలని ప్రత్యేకంగా వేడుకోవడం జరిగింది అన్నారు.

## అంగరంగ వైభవంగా బీరప్ప బోనాలు

**ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** ఆలేరు మండలం మంతపురి గ్రామంలో కురుమల కులదైవమైన అక్కమహంకాళి బీరప్ప బోనాలను ఆదివారం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద కురుమ పేరపు కొమురయ్య, పూజారి కర్రె మైసయ్య అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారులు సంప్రదాయ పద్ధతిలో ఒగ్గు కళా ప్రదర్శనలు నిర్వహించి భక్తులను ఆకట్టుకున్నారు. గ్రామంలో పండుగ వాతావరణం నెలకొనగా, భక్తులు కులదైవాన్ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రే ఎల్లయ్య, పేరపు రాములు, ఐలయ్య, బిట్కూరు సిద్ధులు, మహేందర్, పేరపు స్వామి, సిద్ధులు, శివ, శేఖర్, మంతపురి సత్తయ్య, మల్లేష్, కృష్ణ, తదితరులు పాల్గొనారు



# ప్లాస్టిక్ రహిత సమాజంతోనే ఆరోగ్యం

## పి.ఎం.జె.ఎఫ్ లయన్ రేపాల మదన్ మోహన్






**కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,** ప్లాస్టిక్ వాడకం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని, ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని లయన్స్ క్లబ్ ఇమ్మీడియట్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పిఎంజెఎఫ్ లయన్ రేపాల మదన్ మోహన్ పిలుపునిచ్చారు. కట్టంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయం లో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపునకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 200 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన గుడిపాటి శ్రీమన్నారా యణ సుజాత, గుడిపాటి హరినారాయణ పద్మ దంపతుల ఆర్థిక సహకారంతో ఈ సేవా కార్యక్రమాన్ని నల్గొండకు చెందిన ప్రముఖ ఆర్.యల్.హాస్పిటల్ చైర్మన్ దుబ్బాక రాము ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన డాక్టర్లు యు.వి. అఖిలా రెడ్డి,యస్.ఎండి వసీంఖాన్, బి.హరీష్ కుమార్ యాదవ్, రవితేజ పద్మ ఉచితంగా వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, సెక్రటరీ మంగదుడ్ల శ్రీనివాస్, క్లబ్ జిల్లా ప్రతినిధులు ఎర్ర శంభులింగారెడ్డి, డెంకెల సత్యనారా యణ, బుడిగ శ్రీనివాస్, చిక్కు శేఖర్, ట్రెజరర్ కల్లూరి వెంకటేశ్వర్లు, సలహాదారు రెడ్డిపల్లి సాగర్, ఉపాధ్యక్షులు బసవోజు వినోద్ కుమార్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, లయన్స్ క్లబ్ సభ్యులు గుడిపాటి పద్మ, రాపోలు లక్ష్మి, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకటేశ్వర్లు, బండా మల్లారెడ్డి, కొట్టూరు సత్యనారాయణ శర్మ, బొడ్డుపల్లి వెంకన్న, ఐతగోని లక్ష్మీనారాయణ, గోశిక ఉమాపతి, శ్రీపాద నందకుమార్, జెల్లా అశోక్, శ్రీపాద రామకృష్ణ, మన్నెం ఆంజనేయులు, మాదగోని రామకృష్ణ , మేడి శ్రీనివాస్, మన్యం మణిదీప్ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంటల నిర్వహణ, డిజిటల్ క్రాప్ సర్వేపై రైతులకు అవగాహన

## మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్



**కట్టంగూర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త,** మండలంలోని ఈదులూరు గ్రామంలో శనివారం మండల వ్యవసాయాధికారి ఎడవల్లి గిరి ప్రసాద్ వరి, పత్తి పంటలను పరిశీలించి, పంటల యాజమాన్యం, డిజిటల్ క్రాప్ సర్వేపై రైతులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాతావరణ వేడిమిని తట్టుకునేందుకు లీటరు నీటికి 2 యూరియా ద్రావణం లేదా 19:19:19 / 13:0:45 వంటి నీటిలో కరిగే ఎరువులను పిచికారీ చేయాలని, రసం పీల్చే పురుగుల నివారణకు లీటరు నీటికి 1.5 గ్రాముల ఎసిఫేట్ లేదా 0.5 గ్రాముల ఎసిటమీప్రిడ్ పిచికారీ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా బిపిటి5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్15048, కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్44 (సిద్ది), కేఎన్ఎం 7715 రకాలకే ప్రభుత్వం రూ. 500 బోనస్ ఇస్తుందని, బోనస్ పొందేందుకు రైతులు విత్తనాల కొనుగోలు బిల్లు, పట్టాదార్ పాస్‌బుక్‌తో సంబంధిత డీలర్ వద్ద సెప్టెంబర్ 10 లోగా ఆన్‌లైన్ నమోదు పూర్తి చేసుకోవాలన్నారు. సాగు వివరాలు, భూమి విస్తీర్ణాన్ని జియోట్యాగింగ్ ద్వారా ఒకే డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేస్తున్నారని,ధాన్యం కొనుగోళ్లు, ఎరువులు, విత్తనాల అవసరాల ను ఖచ్చితంగా అంచనా వేయడానికి ఈ డేటా ఉపయోగపడుతుందని, గ్రామాల్లోకి వచ్చే సర్వే సిబ్బందికి రైతులు సహ కరించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఏఈవోలు కె. పరుశురాములు, కె.నవీన్ కుమార్, డిసిఎస్ సర్వేయర్లు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏకాదశ మహారుద్రాభిషేకం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 06**



నల్లగొండ జిల్లా, నార్కట్‌పల్లి మండలం గోపలాయ పల్లిలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానానికి అను బంధంగా ఉన్న శ్రీ పార్వతీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ మహారుద్రాభిషేకంను అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య భక్తి పరవశంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించి భక్తులు తమ ముక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నేడు మహాలింగార్చన 07 092026, శ్రావణ మాస సోమవారం సందర్భంగా శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాలింగార్చన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాల వేడుకలు

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 06**

నకిరేకల్ నియోజకవర్గం నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలో యాదవుల కులదైవమైన శ్రీ పెద్దమ్మ తల్లి బోనాల ఉత్సవాలను గ్రామస్తులు, భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయలు కొట్టి భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్గా రమణ బాలకృష్ణ, పెద్ద గొల్ల గంట రవిశంకర్, గంట శంకర్, మాజీ వార్డు సభ్యులు మచ్చ లింగయ్య, జగదీష్, జల్లెల ప్రవీణ్తో పాటు పలువురు యాదవ సోదరులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "రైతన్న మురిస్తేనే దేశం సస్యశ్యామలం.. వర్షాలు కురిస్తేనే జగమంతా శుభప్రదం" అని పేర్కొన్నారు. కాలం అనుకూలించి సకాలంలో సమృద్ధిగా వర్షాలు కుర వాలని, రైతాంగానికి మంచి పంటలు పండి కడుపు నిండాలని పెద్దమ్మ తల్లిని భక్తితో వేడుకున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని పెద్దమ్మ తల్లి ఆశీస్సులు కోరుకున్నామని వారు తెలిపారు.






# గ్రామీణ విద్యా సేవకు శిక్షా రత్న కిరీటం

## డాక్టర్ మట్టా చెన్నయ్య గౌడ్‌కు శిక్షా రత్న అవార్డు-2026



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 06** గ్రామీణ ప్రాంత విద్యార్థుల అభివృద్ధి, మోటివేషన్ కార్యక్రమాలు, అనాథ విద్యార్థులకు విద్యా సహాయం అందిస్తూ విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న డాక్టర్ మట్టా చెన్నయ్య గౌడ్కు ప్రతిష్ఠాత్మక "శిక్షా రత్న అవార్డు-2026 లభించింది.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కన్హా శాంతివనం, హరి యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ పి. బాలకిష్టా రెడ్డి, హరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నర్సిరెడ్డి చేతుల మీదుగా డాక్టర్ చెన్నయ్య గౌడ్ అవార్డును అందుకున్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో విద్యపై ఆసక్తిని పెంపొందించడం, వారి ప్రతిభను వెలికితీయడం, ప్రోత్సాహక కార్యక్రమాలు నిర్వహించడం, ఆర్థికంగా వెనుకబడిన మరియు అనాథ విద్యార్థులకు విద్యా సహాయం అందించడం వంటి సేవలను గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మట్టా చెన్నయ్య గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం తనవంతు సహకారం అందించడం ఎంతో సంతృప్తినిస్తుందని, భవిష్యత్తులోనూ విద్యా సేవలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని తెలిపారు. ఆయనకు పలువురు విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

# శ్రీ వారిజాల వేణుగోపాలస్వామిని దర్శించుకున్న నల్గొండ జిల్లా కలెక్టర్

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 06**



నల్గొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గోపలాయిపల్లి గ్రామంలోని ప్రసిద్ధ హరిహర క్షేత్రం శ్రీ శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయాన్ని ఆదివారం నల్గొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ దంపతులు సంద ర్శించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కలెక్టర్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ విశిష్టత, చారిత్రక ప్రాధాన్యత, నిర్వహిస్తున్న పూజా కార్యక్రమాల గురించి ఆలయ నిర్వాహకులు కలెక్టర్ దంపతులకు వివరించారు. శ్రావణ మాసంలో స్వామివారిని దర్శించుకోవడం ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని వారు తెలిపారు.

# ప్రజా వికాస సభ విజయవంతం.. ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం**



**నకిరేకల్, ప్రభాతవార్త, సెప్టెంబరు 6,**

నకిరేకల్ పట్టణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస సభ విజయవంతం కావడానికి సహకరించిన ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నకిరేకల్ పట్టణం లోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. సభకు వేలాది మంది ప్రజలు తరలివచ్చి రాష్ట్ర ప్రభుత్వ వెయ్యి రోజుల ప్రజాపాలనకు తమ సంపూర్ణ మద్దతు తెలిపారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సభను విజయ వంతం చేసేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

### రూ.339 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గంలో రూ.339 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని ఎమ్మెల్యే తెలిపారు. రూ.32 కోట్లతో 100 పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, రూ.45.60 కోట్లతో రోడ్ల నిర్మాణ పనులు, రూ.17.50 కోట్లతో నకిరేకల్ పట్టణ రోడ్లు, రూ.12 కోట్లతో నకిరేకల్, చిట్యాల మున్సిపాలిటీ కార్యాలయాలు, రూ.20 కోట్లతో ప్రభుత్వ కార్యాలయాల సముదాయం, రూ.9.85 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్, రూ.1.10 కోట్లతో ఎక్సైజ్ కార్యాలయం, రూ.90 లక్షలతో వెటర్నరీ ఆసుపత్రి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టినట్లు వివరించారు. మహిళా సంఘాల అభివృద్ధి కోసం రూ.127 కోట్ల చెక్కును అందజేసినట్లు తెలిపారు. ఆసిఫ్‌నగర్ కెనాల్ ద్వారా సుమారు 60 చెరువులు నిండేలా చర్యలు తీసుకుంటామని, ఇందుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. నకిరేకల్-తిప్పర్తి, కట్టంగూర్-నల్లగొండ రహదారుల అభివృద్ధితో పాటు కట్టంగూర్ పట్టణంలో అండర్‌పాస్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నకిరేకల్ మినీ స్టేడియం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు మంజూరు చేయనున్నట్లు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, చెరువుగట్టు ఆలయ అభివృద్ధికి కూడా త్వరలో ప్రత్యేక చర్యలు చేపట్ట నున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం అందజేత, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాల ద్వారా ప్రజలకు ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే అన్నారు. నకిరేకల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బాలు నాయక్ రాజీనామా చేయాలి

**రోడ్ల ఆధారాలతో బీఆర్ఎస్ సంచలన సవాల్..**

**బినామీ ఆస్తులపై బహిరంగ చర్చకు సిద్ధం**

**టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్గురి వల్లపు రెడ్డి**



**పెద్ద అడిశర్లపల్లి,06ప్రభాతవార్త:** దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ వెంటనే రాజీనామా చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. అంగడిపేట చౌరస్తాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకుల ఆరోపణలకు రోడ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్, ఇతర ఆధారాలను చూపిస్తూ సమాధానం ఇచ్చారు.పి.ఎ.పల్లి మండలంలో గత పదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని ఎమ్మెల్యే బాలు నాయక్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ హయాంలో పూర్తయిన పి.ఎ.పల్లి-మునవత్ తండా రోడ్డుకు రూ.1.90 కోట్లు, అంగడిపేట రోడ్డుకు రూ.1.90 కోట్లు, సూర్యపల్లి-గుడిపల్లి రోడ్డుకు రూ.2.72 కోట్లు, కేశవపల్లి-గుడిపల్లి సీసీ రోడ్డుకు రూ.1.60 కోట్లతో చేపట్టిన పనులకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను వారు ప్రదర్శించారు. గుడిపల్లి హెడ్‌క్వార్టర్ రోడ్లకు సంబంధించిన ఆధారాలను కూడా చూపించారు.ఎమ్మెల్యే 100 రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చిన రోడ్డు పనులు 1000 రోజులు అవుతున్నా పూర్తి కాలేదని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. రూ.8.40 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టాల్సిన మోసంగి-ముసలమ్మ చెట్టు రోడ్డు పనులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంజూరైన 23 ఆయకట్టు రోడ్లు అప్పటి జెడ్పీటీసీ కీర్తిశేషులు తేరా గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక జీవోల ద్వారా తీసుకువచ్చిన నిధులతోనే పూర్తయ్యాయని, వాటి విషయంలో బాలు నాయక్‌కు ఎలాంటి సంబంధం లేదని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.అదేవిధంగా రవీంద్ర కుమార్ వంశపారంపర్య ఆస్తులపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ఎమ్మెల్యే బాలు నాయక్ కుటుంబీకుల పేరిట ఉన్నాయని వారు ఆరోపిస్తున్న కార్లు, లోయపల్లి ప్రాంతంలోని భూములు, కార్పొరేట్ ఆసుపత్రి పెట్టుబడులపై అంగడిపేట చౌరస్తాలో బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ ఆరోపణలపై సంబంధిత వ్యక్తుల వివరణ అందుబాటులో లేదని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు అవుతున్నా పి.ఎ.పల్లి మండలానికి కొత్త నిధులకు సంబంధించిన ప్రొసీడింగ్స్ తీసుకురాలేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. అంగన్‌వాడీ, రేషన్ డీలర్‌షిప్‌ల కేటాయింపుల్లో అక్రమాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలను కూడా వారు చేశారు.సెప్టెంబర్ 8న రస్తారోకో గ్రామీణ ప్రాంతాల్లో త్రీఫేజ్ విద్యుత్ సరఫరాలో కోతలను నిరసిస్తూ సెప్టెంబర్ 8న భారీ రస్తారోకో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు ప్రకటించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచులు కునెడ్డి రాజశేఖర్ రెడ్డి, దూదిపాల అశ్వినిరాజేందర్ రెడ్డి రామాత్ కిషన్, ఆడెపు నగేష్ రాయనబోయిన శ్రీను, దీపావత్ నరేందర, తోటకూరి పరమేష్, బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి మహేందర్,అర్వపల్లి నరసింహా, ఎద్ర యాదగిరి, రమావత్ శీను, కసిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కత్తుల రమేష్, సైదులు, లోకేష్ నాయక్, నారాయణదాసు ఎంకన్న, రామస్వామి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** హుజూర్ నగర్ పట్టణ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాల ల అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తో కలిసితో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కోరారు. కళాశాలల కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సంబంధి త అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెరిక కార్పొరే షన్ రాష్ట్ర అధ్యక్షులు దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఎరగాని నాగన్న గౌడ్, అరుణ్ కుమార్ దేశ్ముఖ్, సాముల శివారెడ్డి, అజీజ్ పాషా, సుబ్బరాజు, మజీద్ హనుమంతరావు, అజ్మతుల్లా, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నల్లగొండ వార్త

# ఏఐటీయుసి రాష్ట్ర మహాసభలకు తరలిన కార్మికులు

**నల్గొండ టౌన్ సెప్టెంబర్ 06, ప్రభాత వార్త:**




సెప్టెంబర్ 6, 8 తేదీల్లో కరీంనగర్ లో జరుగుతున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలకు నల్లగొండ నుండి కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి నిరంతరం రాజీలేని సమరశీల పోరాటాలు నడుపుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే కాలంలో పోరాటాలను తీవ్రతరం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా మారుస్తూ నాలుగు లేబర్ కోడ్ లని తీసుకుని రావడం వల్ల దేశంలోని కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కార్మిక హక్కుల ప్రయోజనాలే ధ్యేయంగా ఏఐటియుసి పోరాడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు రద్దయ్యే వరకు పోరాటాలు కొనసాగుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన వాగ్దానాల అమలు కోసం పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కనీసవేతనాలు అమలు చేయకపోవటం వలన కార్మికులు శ్రమ దోపిడికి గురి అవుతున్నారనీ ఆరోపించారు. కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వ్యవస్థను రద్దు చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని దేవేందర్ రెడ్డి కోరారు. 6,7,8 తేదీలలో కరీంనగర్ జరిగే రాష్ట్ర మహాసభలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాల్ని రూపొందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె ఎస్ రెడ్డి, జిల్లా కోశాధికారి దొనకొండ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు గుండె రవి, జి నరేందర్, నాగార్జున, పి వెంకన్న, యాదయ్య రమేష్, యశ్వంత్, పిల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# చందనపల్లిలో ఘనంగా బోనాలు

**నల్గొండ రూరల్ సెప్టెంబర్ 06, ప్రభాత వార్త:**

నల్గొండ మండలం చందనపల్లి గ్రామంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బంధుమిత్రులతో కలిసి మహిళలు బోనాలు ఎత్తుకొని ఆడుతు పాడుతు గ్రామదేవతల దేవాలయాలకు చేరుకొని గ్రామ దేవతలకు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మీ గోవర్ధన్ మాట్లాడుతూ.. బోనాల పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి మనలోని ఐక్య మత్యానికి ప్రతీక అని ఇలాంటి పండుగను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. అమ్మవారి ఆశీస్సులతో మన గ్రామం సుభిక్షంగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటూ గ్రామ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పుల మురళి, తెలుగమల్ల శ్రీను, ఏ శమల్ల గురువయ్య, తెలుగు మల్ల రామలింగయ్య, రవి, తెలుగు మల్ల అనిల్, గాదరి సాయి, వార్డు సభ్యులు, మహిళలు గ్రామస్తులు, కుల పెద్దలు తదిరులు పాల్గొన్నారు.



# వేతనం కోసం వెతలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ.. పల్లె ప్రగతికి వెన్నుదన్నుగా నిలుస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి మాత్రం పూట గడవడం కష్టంగా మారింది. నెలల తరబడి విధులు నిర్వహిస్తున్నా వేతనాలు అందకపోవడంతో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాయి. గత ఏడాది డిసెంబర్ నుంచి 2026 ఏప్రిల్ మధ్యకాలంలో విధులు నిర్వహించిన సిబ్బందికి చెల్లించాల్సిన నాలుగు నెలల వేతనాలు నిలిచిపోయాయి. రోజువారీ కూలీపై ఆధారపడి జీవించే కార్మికులకు జీతాలు అందకపోయినా పట్టించుకునే నాథుడు కరువయ్యాడన్న ఆవేదన వ్యక్తమవుతోంది.ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొత్తం 1,782 గ్రామపంచాయతీల్లో 7,997 మంది గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం నిరీక్షి స్తున్నారు. ఇందులో నల్గొండ జిల్లాలో 869 గ్రామపంచాయతీల్లో 4,345 మంది, సూర్యాపేట జిల్లాలో 486 గ్రామపంచాయతీల్లో 1,944 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 427 గ్రామపంచాయతీల్లో 1,813 మంది ఉన్నారు. వీరంతా నెలల తరబడి తమకు రావాల్సిన వేతనాల కోసం ఎదురుచూస్తున్నారు.గ్రామపంచాయతీల్లో పారిశుద్ధం, వీధుల శుభ్రత, చెత్త తొలగింపు, డ్రైనేజీల నిర్వహణతో పాటు ప్రజలకు నిత్య సేవలు అందించడంలో సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారు. వర్షాలు, ఎండలు అనే తేడా లేకుండా విధులు నిర్వహిస్తున్నా వారికి మాత్రం వేతనాల చెల్లింపులో జాప్యం కొనసాగుతోంది. ఒకరోజు పని చేస్తే ఆ రోజుకే కుటుంబానికి పూటగడిచే పరిస్థితుల్లో ఉన్న కార్మికులకు నాలుగు నెలల వేతనాలు నిలిచిపోవడం తీవ్ర ఆర్థిక సంక్షోభానికి దారితీస్తోంది.ఇప్పటికే నిత్యావసరాల ధరలు పెరగడంతో కుటుంబ ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. మరోవైపు పిల్లల చదువులు, ఇంటి అద్దెలు, వైద్య ఖర్చులు, అప్పుల వాయిదాలు చెల్లించాల్సిన పరిస్థితి. చేతిలో డబ్బు లేక పలువురు అప్పులు చేసి కుటుంబాలను నెట్టుకొస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు. నెలకు రావాల్సిన కొద్దిపాటి వేతనం కూడా సకాలంలో అందకపోవడంతో పని చేస్తున్నా.. జీతం కోసం వెతకాల్సిన దుస్థితి నెలకొంది.

# ఆలయంలో వైభవంగా నిత్య కళ్యాణం



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 06 (ప్రభాతవార్త ):**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనర సింహ స్వామి దేవస్థానం లో ఆదివారం స్వామి అమ్మ వార్లకు ఆలయ అర్చకులు ఘనంగా నిత్య కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామి అమ్మ వార్ల కు ఉదయం పంచామృతా లతో అభిషే కించి, పట్టు వస్త్రాలను ధరింపజేసి, వివిధ రకాల పుష్పమాలి కలతో శోభాయ మానంగా అలంకారం చేశారు. అనంత రం స్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేసి వేదమంత్రాలతో కళ్యా ణాన్ని ప్రారంభించారు. కళ్యాణం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే స్వామి అమ్మవార్లకు ఎదురుగ సుదర్శనం, నార సింహం, మహాలక్ష్మి ్మ తదితర హోమం క్రియలు చేశారు. కళ్యాణం అనంతరం ప్రత్యేక సేవలు ఆదిష్టింపజేసి మంగ ళ వాయిద్యా లతో ఆలయ తిరుమల వీధులలో ఊరే గించారు.ఈ కార్య క్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యు లు, సురేంద్ర ఆచార్యు లు, మాధవా చార్యులు, శ్రీధరా చార్యులు, వేద పండితులు, అర్చకులు అధికారులు వాసం వెంకటేష్ , నాగ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గంధమల్లలో జలయజ్ఞానికి శ్రీకారం

**భూమి పూజతో రిజర్వాయర్ పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



58 వేల ఎకరాలకు సాగునీటి బారూ.115.84 కోట్ల పరిహారం చెల్లింపు.. యాదాద్రి భువనగిరి (తుర్కపల్లి), బ్యూరో ప్రభాతవార్త:ఇన్నాళ్లూ సాగునీటి కోసం ఆకాశం వైపు చూసిన ఆలేరు ప్రాంత రైతుల ఆశలకు గంధమల్ల జలాశయం కొత్త ఊపిరి పోసింది. తుర్కపల్లి మండలం గంధమల్లలో 1.41 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించనున్న రిజర్వాయర్‌కు ఆదివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమి పూజ చేయడంతో ప్రాజెక్టు నిర్మాణానికి కీలక ఘట్టం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిర్మలాపురం వద్ద శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టు ఇప్పుడు భూమి పూజతో క్షేత్రస్థాయి పనుల దిశగా అడుగులు వేసింది. రిజర్వాయర్ పూర్తయితే ఆలేరు నియోజకవర్గంలోని సుమారు 58 వేల ఎకరాలకు సాగునీరు అందనుండటంతో ఈ ప్రాంత రైతాంగంలో భారీ ఆశలు నెలకొన్నాయి.గంధమల్ల రిజర్వాయర్ కేవలం ఓ జలాశయం కాదు.. రిజర్వాయర్ నిర్మాణానికి సుమారు 1,000 ఎకరాల భూమిని సేకరించగా.. గంధమల్ల, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సుమారు 2,000 మంది రైతులు నిర్వాసితులు కానున్నారు. తమ భూములను ప్రాజెక్టు కోసం ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపులు దశలవారీగా కొనసాగుతున్నాయి. కట్ట నిర్మాణానికి సంబంధించిన 112 ఎకరాలకు రూ.27 కోట్లు మొదటి విడతలో చెల్లించగా, జలాశయంలో భూములు కోల్పోతున్న 352 ఎకరాలకు రూ.88.84 కోట్లు రెండో విడతలో అందించారు. మొత్తంగా ఇప్పటివరకు రూ.115.84 కోట్ల పరిహారం చెల్లించినప్పటికీ.. మిగిలిన భూములకు పరిహారం అందాల్సి ఉండటం నిర్వాసిత రైతుల్లో ఆందోళనకు కారణంగా మారింది.ఇక మిగిలిన భూములకు పరిహారం చెల్లించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వం దృష్టికి వెళ్లాయి. నిర్వాసిత రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, మిగిలిన భూములకు కూడా త్వరితగతిన పరిహారం అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రాజెక్టును నిర్ణీత సమయంలో పూర్తి చేసి ఆలేరు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష ్యమని స్పష్టం చేశారు.

# బట్టు గూడెం చెరువు కట్ట ప్రమాద నివారణ చర్యల కై నిధులు మంజూరు



**బీబీనగర్, సెప్టెంబర్ 6, (ప్రభాతవార్త ):**

బట్టు గూడెం చెరువు కట్ట ప్రమాద నివారణ చర్యల కోసం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి రూ.20 లక్షలు మంజూరు చేశారు. చెరువుకి ఇరువైపులా సేఫ్టీ రాడ్లు, వీధిలైట్లు మంజూరు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు భట్టిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోలి పింగళి రెడ్డి,పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, డైరెక్టర్ అబ్బే బాలరాజు, నాయకులు గడ్డం బాలకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షుడు దుంప శంకర్,గ్రామ సర్పంచి దాసమని లతా శ్రీశైలం, ఉప సర్పంచ్ మేకల రాము,మేకల ఉపేందర్, జొన్నవాడ నర్సి రెడ్డి,కోరే సంజీవ, రామసాని నివాస్ రెడ్డి,మేకల భూమి,దాసమని కిషన్, గడగట్ట శ్రీకాంత్,ఆడ పెల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలన చేతగాక కేసీఆర్ పై రేవంత్ అవాకులు

**అనంతగిరి సెప్టెంబర్ 07 ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టబోతున్న వెయ్యి రోజుల ప్రజాపాలన సంబరాలను తప్పుబడుతూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన 9 రోజుల నిరసన కార్యాచరణలో భాగంగా మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.దీనిలో భాగంగా పంచాయతీలకు నిధులు,పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు లేని దుస్థితిపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే,కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిరేకల్ సభలో కేసీఆర్ పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో పాలన చేతగాకనే రేవంత్ రెడ్డి కేసీఆర్ పై అవాకులు,చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు.ప్రజా సమస్యలు పరిష్కరించలేక డైవర్షన్ కోసమే కేసీఆర్ పై విమర్శలు చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు.తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకే నిందలు వేస్తున్నారని అన్నారు.పాలనపై దృష్టి పెడితే బాగుంటుందని హితవు పలికారు.



**కాంగ్రెస్ పాలనలో ప్రజలు అష్టకష్టాలు**

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇచ్చిన హామీలు ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు.రైతుబంధు,రైతుబీమా లేక రైతులు అల్లాడుతున్నారని అన్నారు.విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.మహిళలకు,నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు గాలికి వదిలేశారని అన్నారు.ధరలు పెరిగి సామాన్యుడు బతకలేని పరిస్థితి వచ్చిందని అన్నారు.అభివృద్ధి పనులన్నీ నిలిచిపోయాయని అన్నారు.కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వక పనులు ఆపేశారని అన్నారు.ప్రజలను పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు.

# పాలడుగులో ఘోర రోడ్డు ప్రమాదం..

**యాదాద్రి భువనగిరి (మోత్కూరు) బ్యూరో ప్రభాతవార్త:**

మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదం కలకలం రేపింది. హైదరాబాద్ నుంచి మహబూబాబాద్ వైపు వెళ్తున్న కారు అదుపుతప్పి రహదారి డివైడర్‌ను బలంగా ఢీకొట్టడంతో కారు పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. గాయపడిన వారిలో శ్వేత, భార్గవ్‌తో పాటు వారి రెండేళ్ల కుమార్తె ఉన్నట్లు స్థానికులు తెలిపారు.ప్రమాదం ధాటికి కారు ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో అందులో ఉన్న వారు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను అంబులెన్స్‌లో సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. చిన్నారి కూడా గాయపడటంతో స్థానికులు ఆందోళనకు గురయ్యారు.పాలడుగు పరిధిలోని ఈ రహదారిపై రహదారి సూచికలు, హెచ్చరిక బోర్డులు సక్రమంగా లేకపోవడం వల్లే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా వలిగొండ నుంచి తిరుమలగిరి వరకు రహదారిపై తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పరిస్థితులు, డివైడర్ల వద్ద సరైన సూచికలు లేకపోవడం, రాత్రి వేళల్లో ప్రమాదకర పరిస్థితులు నెలకొనడం వాహనదారులకు ముప్పుగా మారిందని చెబుతున్నారు.

# డిసెంబర్ వరకు ఎత్తిపోతల పనులు పూర్తి చేయాల్సిందే

**..కోదాడ, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**



కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల పరిధిలో నిర్మితమవుతున్న ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేసి డిసెంబర్ లోగా పూర్తి చేయాలని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. డిసెంబర్ నాటికి ఎత్తిపోతల పనులు పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షి ంచాలని అధికారులకు సూచించారు.ఆదివారం మండల పరిధిలోని రెడ్లకుంట గ్రామంలో 55 కోట్ల తో నిర్మిస్తున్న రెడ్లకుంట ఎత్తిపోతల పథకంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పథకం పనుల పురోగతి, ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలిన పనులు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనులను వేగవంతం చేసి రైతులకు వీలైనంత త్వరగా సాగునీరు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.ఎత్తిపోతల పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని మంత్రి తెలిపారు. పనులు పూర్తికాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండకూడదన్నారు. డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసేలా అధికారులు కార్యాచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని ఆదేశించారు. అవసరమైన చోట పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను ప్రభుత్వం ప్రాధాన్యతతో చేపడుతోందని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి వసతులు మెరుగుపడితే రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎన్. పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఇరిగేషన్ సిఈ నాగభూషణం, ఎస్పి నరసింహ, ఆర్డిఓ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మండల పార్టీ అధ్యక్షుడు శరభేశ్వరరావు, మందలపు శేషు, గంగవరపు లక్ష ్మణరావు, సాదినేని లీలా అప్పారావు, ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త):

మిర్యాలగూడ మండలంలోని గోగువారిగూడెం మాజీ ఉపసర్పంచ్ జంగా వెంకటయ్యను ఆదివారం మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేకంగా పరామర్శించారు. వ్యవసాయ పనుల్లో భాగంగా మోటర్ మరమ్మతులు చేస్తున్న క్రమంలో వెంకటయ్య విద్యుత్ షాక్ కి గురై, హైదరాబాద్ లోని యశోదా ఆసుపత్రిలో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రమాద విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆదివారం గ్రామానికి వచ్చి ప్రత్యేకంగా పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు దాములూరు రంగారావు, రవీందర్ నాయక్, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తుమ్మల ఫణి కుమార్, సీనియర్ జర్నలిస్ట్ జంగా లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ప్రిన్సిపల్స్ గా కిరణ్ కుమార్ నరేందర్ రెడ్డిలు

మిర్యాలగూడ సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:



ఇంటర్ విద్యలో అత్యుత్తమ కళాశాలలుగా పేరుగాంచిన కె.ఎల్.ఎన్ జూనియర్ కళాశాల నిర్వాహకులు కిరణ్ కుమార్, నరేందర్ రెడ్డి లు ఉత్తమ ప్రిన్సిపాళ్లుగా అవార్డులు పొందారు. ఆదివారం హైదరాబాద్లో హరి యూనివర్సిటీ, సూపర్ ఏ1 ఫౌండేషన్, స్టడీ 9 మీడియా, సాక్షి ఎడ్యుకేషన్ సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ విద్యాసంస్థలలో అత్యుత్తమ సేవలు అందించిన వారిలో ఉత్తమ ప్రిన్సిపల్స్, లెక్చరర్స్ అవార్డులను అందజేశారు. రెండు దశాబ్దాలుగా మిర్యాలగూడ పట్టణంలో కే.ఎల్.ఎన్. జూనియర్ కళాశాలను స్థాపించి అనేక మంది విద్యార్థులు ఐఐటి, నీట్ ర్యాంకులు సాధించి డాక్టర్స్ ఇంజినీర్లుగా తయారు చేసిన కే ఎల్ ఎన్ కళాశాల గుర్తింపు దక్కింది. విద్యారంగంలో చేసిన విశేషకృషికి ఫిజిక్స్ లెక్చరర్, బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. కిరణ్ కుమార్, మ్యాథమెటిక్స్ లెక్చరర్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ తుమ్మలపల్లి నరేందర్ రెడ్డి లకు శిక్షారత్న అవార్డు మెమొంటోలు అందించి ప్రశంస పత్రం శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రిన్సిపల్స్ గా అవార్డు పొందడం పట్ల కళాశాల డైరెక్టర్లు పిఎల్ఎన్ రెడ్డి, టి.హనుమంత రెడ్డి, చైతన్య, ఆనంద్, పి కామేష్, వై సునీల్ రెడ్డి, సిబ్బంది అభినందించి కిరణ్ కుమార్, నరేందర్ రెడ్డిలకు రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు రావడం మిర్యాలగూడ పట్టణానికి గర్వకారణం అని పేర్కొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



శ్రావణమాసం చివరి ఆదివారం పురస్కరించుకొని పట్టణవాసులు ఆదివారం ముత్యాలమ్మకు బోనాలు సమర్పించు కున్నారు. పట్టణ పరిధిలోని పలు వార్డులనుంచి రౌండ్ వద్దకు చేరుకున్న మహిళలు హైదరాబాద్ బోనాల తరహాలో సామూహికంగా వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు వివిధ వార్డుల్లో జరిగిన బోనాల కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో వర్ధిల్లాలని భాస్కర్ రావు ఆకాంక్షి ంచారు.కార్యక్రమంలో నాయకులు ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నభీమోజు నాగార్జున చారి, బంటు శ్రీనివాస్, జన్నపాల కిరణ్, రావూరి సుధాకర్, వడ్డేపల్లి శ్రీనివాస్, పునాటి లక్ష్మీ ్మనారాయణ, మన్యం శ్రీనివాస్ రెడ్డి, కోల రామస్వామి, ఎండి షోయబ్ , పిఏసిఎస్ చైర్మన్ బంటు శ్రీనివాస్ ,చిమట వెంకట్రామయ్య, కోల నాగరాజు, జానకి రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్రీనివాస్, అరుణ్, ముఖేష్ చౌదరి, రాష్ట్ర యువజన నాయకులు తుమ్మల ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పణ

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త:.



పట్టణంలోని కలాల వాడలో గల ప్రసిద్ధ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి మాధవి దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయమని దీనిని ఆచరించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా జరిపే వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించడంతో పాటు పూజలు నిర్వహించడంతో భక్తుల సందోహంతో కోలాహలంగా మారి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసర ప్రాంతాలు ఉన్నాయి. మహిళలందరూ సంప్రదాయ బద్ధంగా ఆకర్షనీయమైన వస్త్రాలతో డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ నిరసన



మాడుగులపల్లి, సెప్టెంబర్ 6ప్రభాత వార్త

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ, మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, మాడుగులపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీకార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం, ధర్నా నిర్వహించారు. మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందిమల్ల నరేందర్ రెడ్డి మాట్లాడారు. ఎన్నికల్లో మాయమాటలు చెప్పి, అమలుకు సాధ్యంకాని 420 హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, నేటికీ ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని మండిపడ్డారు. హామీలను నెరవేర్చడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెంల ఏడుకొండలు, ఉప సర్పంచ్ మల్లెపల్లి వెంకన్న, వెన్న శ్రవణ్ రెడ్డి, నాయకులు గాద వివేక్, నేలపట్ల లక్ష్మయ్య, వార్డు మెంబర్లు కోడూరు జ్యోతి సైదులు, కలగొని చంద్రకళ బాలయ్య, మాధవ రెడ్డి, సైదిరెడ్డి, రామకృష్ణ, శ్రవణ్, జానయ్య తదితరులున్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన

మాడుగులపల్లి, సెప్టెంబర్ 6ప్రభాత వార్త

కాంగ్రెస్ 1000 రోజుల పాలన పై బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ పిలుపుమేరకు నల్గొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాల లలో, పడకేసిన పారిశుద్ధం, గ్రామానికి రోడ్డు వేయాలంటూ, మండలంలో ని,చెరువుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బిఆర్ఎస్ నాయకులు,మాజీ సర్పంచ్ గడ్డం కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో, నిరసన, ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమం లో, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చెరుకుపల్లి రాజు,బుర్రి మల్లారెడ్డి, అలంపల్లి రమేష్, కట్ట శివారెడ్డి,రేముడాల నాగేందర్, వేముల వీరబాబు,పాల్వాయి మధు అంజయ్య పర్వతాలు తదితరులున్నారు.




## 35వ వార్డు సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



పట్టణం లోని 35 వ వార్డులో నెలకొన్న సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని వార్డు బీ ఆర్ ఎస్ ఇంచార్జ్ దైద సత్యం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ, రోడ్ల సమస్యలు, ఇతరత్రాసమస్యలను సంబంధిత అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. స్మశాన వాటికకు ఇదివరకే నిధులు కేటాయించినప్పటికీ, ఇప్పటికీ నిర్మాణం జరగలేదని, గతంలో కేటాయించిన నిధులు ఏమైయ్యాయన్నారు. తక్షణమే ఆక్రమణకు గురైన, స్మశాన వాటిక స్థలాన్ని తిరిగి సేకరించి, అన్ని వసతులతో, స్మశాన వాటిక నిర్మించాలని డిమాండ్ చేశరు. వసతి గృహంలోని బాలికలూ, రోడ్డు ఆక్రమణ వలన, ఆ ప్రాంతమంతా చెట్లతో అడవిని తలపిస్తూ, భయభ్రాంతులకు, దోమలతో రోగాలకు, గురవుతున్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణం చేపట్టి, ప్రజలకు ఇబ్బంది లేకుండా, ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నెరవేర్చాలని, డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉబ్బపల్లి శంకర్, దైద సంజయ్ కుమార్ , దైద వెంకటేష్, కొండ శ్రీను, దైద రాందాస్,ఆవిరెండ్ల విజయ్, దైద రవి కిషోర్, దైద శరత్ కుమార్,కొండ జయమ్మ, బల్లుగి తిరుపతమ్మ, లక్ష ్మమ్మ,దైద బుజ్జమ్మ, రేణుక, బోడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పణ



మిర్యాలగూడ, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త:.

పట్టణంలోని కలాల వాడలో గల ప్రసిద్ధ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాసం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి మాధవి దంపతులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పించి పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న సంప్రదాయమని దీనిని ఆచరించి ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ అమ్మవారికి బంగారు బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానికంగా ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా జరిపే వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించడంతో పాటు పూజలు నిర్వహించడంతో భక్తుల సందోహంతో కోలాహలంగా మారి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసర ప్రాంతాలు ఉన్నాయి. మహిళలందరూ సంప్రదాయ బద్ధంగా ఆకర్షనీయమైన వస్త్రాలతో డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారికి బోనం సమర్పించి తమ మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, నిర్వాహకులు కోల సైదులు, బంటు సైదుల ,కోల శ్రీనివాస్, పలువురు కౌన్సిలర్లు పార్టీ నాయకులు, తదితరులున్నారు.




# సమాజాన్ని మేలు కొల్పేవారె జర్నలిస్టులు

## వాసవి క్లబ్ అధ్యక్షుడు నీలా రాంమ్మూర్తి

**నేరేడుచర్ల సెప్టెంబర్ 6ప్రభాతవార్త** సమాజాన్ని మేలుకొల్పే వారిని జర్నలిస్టులని వాసవి క్లబ్ అధ్యక్షుడు నీల రాంమ్మూర్తి అన్నారు, ఆయన ఆదివారం జర్నలిస్టు డే సందర్భంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ కోదండ రామాలయంలో స్థానిక జర్నలిస్టులను సన్మానించిన సందర్భంగా మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి మార్గం చూపుతున్న జర్నలిస్టుల సేవలు అభినంద నీయ మన్నారు, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటు సేవ లందిస్తున్నారని కొనియాడారు, సమాజంలో జరుగుతున్న సంఘటనలను, ప్రభుత్వము, స్వచ్ఛంద సేవా సంస్థలు చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకొచ్చి చైతన్యం చేస్తున్నారని అన్నారు, అనంతరం స్థానిక విలేకరులు టిఎన్ స్వామి, కరుణాకర్ రెడ్డి, ఈగ శ్రీనివాసరావు, మానకొండ రామ్ రెడ్డి, చామకూరి వీరయ్య, యుగంధర్, సట్టు శ్రీను, గుంజ రవీందర్, యారవ సురేష్, ఒగ్గు సతీష్, సైదులు, గుంజ సురేష్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు, ఈ కార్యక్రమంలో వనిత



క్లబ్ అధ్యక్షురాలు చారు గుండ్ల మల్లికా, వాసవి క్లబ్ కార్యదర్శి చెరుకు రాము, వాసవి వనిత క్లబ్బుల కోశాధికారులు చారుగులవెంకటేశ్వర్లు ,జయిని శ్రీవాణి, ఇంపాక్ట్ ట్రైనర్ నారీ సెల్ రీజనల్ డైరెక్టర్ వీరవల్లి శ్రీలత, మాజీ జోన్ చైర్మన్ గోల్ల సుధాకర్, శ్రీ కోదండ రామాలయం కమిటీ చైర్మన్ కొణతం సత్యనారాయణ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, భువనగిరి అంజయ్య, గుండాసత్యనారాయణ, నీల శ్రీనివాస్, తడకమళ్ళ పరమేశం, గరిన వాసు, గరిణె జ్యోతి, గజవెల్లి వెంకటేశ్వర్లు, చక్క లక్ష్మణరావు, చారి, సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల సెప్టెంబర్ 6ప్రభాతవార్త



ఈనెల 8,9,10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ అధ్యక్షుడు చిలక రాజు శ్రీను కోరారు, ఆయన ఆదివారం నేరేడుచర్లలో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వాల్పోస్టర్ లను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పిస్తామని ప్రకటించిన రాజీవ్ యువ వికాసం ఎక్కడ అని ప్రశ్నించారు, ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక వాగ్దానాలు చేసిందని, ముఖ్యంగా నిరుద్యోగ భృతి అలాగే రాజీవ్ యువ వికాస లాంటి పథకాలతో పాటు అనేకహామీ ఇచ్చి ఉన్నారని వికలాంగులకు 6000 పెన్షన్ మిగతా వర్గాలకు నాలుగు వేల రూపాయలు పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారని ప్రతినెలా ఒకటవ తేదీన పెన్షన్ అందించాలని కోరారు వ్యవసాయకార్మికులకుసంవత్సరానికి 12,000 పాటు ఆటో కార్మికులకు కూడా సంవత్సరానికి 12,000 అందించాలని విద్యార్థి ను లకు ఉచిత స్కూటీలు అందించాలని వివాహ అయిన మహిళలకు నెలకు 2500 రూపాయలు అందించి ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో ఊట్కూరు బాలాజీ, నన్నెపంగు సాత్విక్,గంద్ర సైదులు,అమరారం హర్షిత్,దుగ్గి కార్తీక్, బత్తిని వివేక్,అజ్మీత్ పాల్గొన్నారు

# ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలకు తరలి వెళ్లిన కార్మికులు

**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ పట్టణంలో ఈనెల 6, 7, 8 తేదీలలో జరుగుతున్న ఏఐటీ యూసీ కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహాసభలకు హుజూర్ నగర్ నియోజకవర్గం నుంచి కార్మిక శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మహాసభలకు వెళ్లేందు కు ర్యాలీగా బయలుదేరే ముందు సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు యల్లావుల రాములు జండా ఊపి ప్రారంభించారు. ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధనకై గత 100 సంవత్సరాలుగా ఏఐటి యుసి రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఉద్యమాలతో పోరాటాలతో సాధించుకున్న కార్మిక చట్టాలన కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ఆ చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను హరించి వేశారని అన్నారు. ఈ మహాసభలు వేదికగా కేంద్ర ప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక



వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్మిక ఉద్యమాలు పోరాటాలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పాలకుల మెడలు వంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను తిరిగి సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు త్రిపుర సుధాకర్ రెడ్డి యడవల్లి వెంకటేశ్వర్లు,ముత్యాల భాస్కర్ ఇందిరాల వెంకటేశ్వర్లు దగ్గు పాటి సత్యానందం పానుగోతు గోపి అజ్మీరా రవి బానోతు బిక్షం వి శ్యాంసుందర్ కోటా రామ స్వామి లు పాల్గొన్నారు

# గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన బచ్చు రామారావు పలువురి అభినందనలు

**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ శాఖ గ్రంథాలయ చైర్మన్ గా పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘ సీనియర్ నాయకులు బచ్చు రామారావు ఆదివారం బాధ్యతలు చేపట్టా రు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మున్సి పల్



చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జు న్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి ల సమక్షం లో ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బచ్చు రామారావు మాట్లాడు తూ హుజూర్‌నగర్ నియోజ కవర్గ కేంద్రంలో ఉన్న గ్రంథాల యాన్ని విద్యార్థులకు చదువ రులకు కావలసిన అన్ని రకాల పుస్తకాలు, సదుపాయాలు ఏర్పాటుచేసి ఆదర్శ గ్రంథాల యం గా మార్చేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావుల సహ కారంతో కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరిం చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థానిక ముఖ్య నాయకులకు కృతజ్ఞత లు తెలిపారు. గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీక రించిన బచ్చు రామారావు ను జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జు న్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లిరవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చక్కర వీరా రెడ్డి, సాముల శివారెడ్డి, రైస్ మిల్లర్ అసోసియే షన్ అధ్యక్షుడు పొలిశెట్టి నర సింహారావు, దాసా నాగేశ్వ రరావు గ్రంథాలయ అధికారి కంచర్ల శ్రీధర్ రెడ్డి తదితరులు అభినం దనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్, పలువురు నాయకులు తదితరులు శాలువాలు కప్పి అభినం దనలు తెలిపారు.

# 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని బి ఆర్ఎస్ రాస్తారోకో

నేరేడుచర్ల సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



బి ఆర్ఎస్ పార్టీ సమరభేరి లో భాగంగా ఆదివారం నేరేడుచర్ల మండల పరిధిలోని దిర్శించర్ల సబ్ స్టేషన్ వద్ద రైతులకు కోతలు లేని 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని బి ఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, డిసిసిబి మాజీ డైరెక్టర్, 3 వ వార్డు కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ జడ్పీటీసీ అన్నపురెడ్డి నారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, మాజీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నాగండ్ల శ్రీధర్,ఇంజమూరి యశోద రాములు, మండల పార్టీ మాజీ ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్, మాజీ గ్రంథాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, మాజీ సర్పంచ్ పల్లెపంగునాగరాజు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పిచ్చిరెడ్డి ఇంజమూరి రాములు ,చిట్యాల శ్రీనివాస్, పార్ధన బోయిన నాగరాజు, పత్తేపురం వెంకటేశ్వర్లు , రాంబాబు, అనిల్,నరేష్, శ్రీను, సోమేశ్వరరావు, చిన సైదులు, వసంత రెడ్డి,రామయ్య, పాల్గొన్నారు


# శివ పార్వతులకు ఘనంగా ఆరుద్ర అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు సెప్టెంబర్6 ప్రభాతవార్త**

స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామివారి ఆలయంలో శ్రావణ ఆదివారం శివ స్వామివారి జన్మనక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం సందర్భంగా బిళ్వఅర్చనలు, పాలాభిషేకములు, కుంకుమ పూజలు, మంగళహారతులు, గుడిసేవలు, దైవనామస్మరణ భజనా కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, పెండ్లి లచ్చయ్య, కొంకపాక శివ విష్ణువర్ధన శర్మ, శివ ధనుంజయ శర్మ, సాయిమహేష్ శర్మ, కూన్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి ఎన్నిక

**మఠంపల్లి. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:**



మఠంపల్లి మండల ఎంఆర్పిఎస్, ఎమ్మెస్ పి మండల నూతన కమిటీ ఎన్నిక ఆదివారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా జరిగింది ఎమ్మార్పీఎస్ మఠంపల్లి మండల ఇన్చార్జి చింతిరియాల బాలచంద్రుడు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా నూతన కమిటీ సభ్యులు నియామక పత్రాలు అందుకున్నారు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా కాంపాటి సందీప్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడుగా చిన్నపంగు మధు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండాలి

## :రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి



**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 06, ప్రభాత వార్త** ఎస్ఐఆర్2026 ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి ఆదివారం యాదగిరిగుట్ట మున్సిపా లిటీ పోలింగ్ స్టేషన్ నంబర్ 148ను ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహణ తీరును పరిశీలించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ లో భాగంగా నిర్వహిస్తున్న ట్లు ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులు చేపడుతున్న కార్యక్రమాలను, ఓటర్ల నుంచి స్వీకరి స్తున్న దరఖాస్తులు, అభ్యం తరాలు, సంబంధిత రికార్డు లను ఆయన పరిశీలిం చారు.ప్రత్యేక ప్రచార కార్య క్రమాల సందర్భంగా ఓటర్లు, దరఖాస్తుదారులు తమ పేర్లు మునుపటిదా ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం ఫారం6, ఫారం-7, ఫారం8 ద్వారా క్లెయిమ్స్ మరియు ఆబ్జెక్షన్స్ సమర్పించ వచ్చని స్పష్టం చేశారు.ఎస్ఐఆర్2026 ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, అనర్హులైన లేదా తప్పు లున్న నమోదులను నిబంధనల మేరకు సరిచేసేలా అధికారులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు. ఓటర్లకు ఎలాంటి సందేహా లు ఉన్నా వాటిని నివృత్తి చేయాలన్నారు.ఈ కార్య క్రమం లో తహసీల్దార్ గణేష్, మున్సి పల్ కమీ షనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జి ఎం ఎస్ ట్రస్టు సేవలు వెలకట్టలేనివి

**నిర్వాహకులు ఎండి గౌస్ కు ప్రశంసల అభినందనల సత్కారం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆశు యంత్రం సృష్టికర్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం.....**



**రాజాపేట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త** జి ఎం ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదువుకునే విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందజేశారు. ఆదివారం ట్రస్టు నిర్వాహకులు ఎండి గౌస్ మియా వివరాలు చెప్పారు. నాగారం సత్యనారాయణ కాలనీ కమ్యూనిటీ హాల్ లో జి ఎం ఎస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చదువుకునే విద్యార్థులకు నగదు పురస్కారం, ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ నిర్వాహకులు ఎండి గౌస్మియా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా రాజాపేట మండలం నుండి పూర్వ ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆశు యంత్రం సృష్టికర్త చింతకింది మల్లేశం మాట్లాడారు. అతిపేద సామాన్య కుటుంబంలో జన్మించి, ఉపాధ్యాయ వృత్తిలో వేలాది పిల్లల మస్తిష్కంలో జ్ఞాన జ్యోతిని వెలిగించి క్రమశిక్షణను అందించిన ఎండి గౌస్ మియా ఉద్యోగ విరమణ అనంతరం చదువు నేర్పిన పూర్వ విద్యార్థుల సహకారంతో జీఎంఎస్ ట్రస్ట్ ఏర్పాటు చేసి లక్ష్మీ కటాక్షం లేని సరస్వతీపుత్రులు లక్ష్యాన్ని సాధించడం కోసం ఆర్థిక సాయం అందిస్తూ గొప్ప ఆశయంతో కొనసాగుతుండడం అభినందనీయమని ఆయన సేవలు వెలకట్టలేనివని ఆశయంత్ర సృష్టికర్త పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం అన్నారు. విద్యా బోధన సమయంలో ఏర్పరచుకున్న దృఢ సంకల్పాన్ని ఉద్యోగ విరమణ తర్వాత ఎండి గౌస్మియా అమలు చేయడం గొప్ప విషయం అన్నారు. విద్యాబుద్ధులు నేర్పి క్రమశిక్షణ పెద్దలు గురువుల పట్ల నడవడికను బోధించిన గౌస్ మియా ప్రియ శిష్యులు సంకల్పంలో పాలుపంచుకుంటూ పూర్వ విద్యార్థులు తమ గురువుకు దక్షిణ రూపంలో రుణం తీర్చుకుంటున్నారని పాల్గొన్న పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఉద్యోగ విరమణ తర్వాత కేవలం ఎండి గౌస్మియా మాత్రమే గొప్ప మార్గాన్ని ఎన్నుకున్నారని ఆయనతో కలసి ఉద్యోగం చేయడం, విద్యాభ్యాసం చేయడం అదృష్టమని పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు ఆనందంతో తెలిపారు. గౌస్ సార్ మిత్రుల పూర్వ విద్యార్థుల సౌజన్యంతో మా వంతుగా సమాజానికి అనే నినాదంతో చేస్తున్న విద్యాభివృద్ధి ఉద్యమానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. గౌస్ మియా సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతు ఇవ్వాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. నేను చేయలేనిది మనముగా చేస్తాం అనే కొటేషన్, మానవసేవే మాధవసేవ అనే నినాదం కు గౌస్మియా పూర్తి న్యాయం చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు చదువుకునే విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఆర్థిక సాయం అందించిన వారు పాల్గొన్న రిటైర్డ్ ఎంఈఓ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు లకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ శాలువలతో సత్కరించి ఆశీర్వాదం పొందారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు బొందుగుల శేషారెడ్డి, మాజీ ఎంఈఓ బల్ల దామోదర్, రిటైర్డ్ శీలం వెంకట్ రెడ్డి తదితరులకు ఘన సన్మానం చేశారు. కార్యక్రమానికి మొదటగా శ్రీ సరస్వతి మాత చిత్ర పటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేశారు

# అక్టోబర్ 7న చలో అమరావతి

**ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని సమావేశం**

**ఆత్మకూరు ఎం సెప్టెంబర్ 6 ప్రభాత వార్త** అసమానతలు లేని సమాజాన్ని నిర్మూలిద్దాం ఈనెల ఏడో తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి లో జరగబోయే జాతీయ ఎమ్మార్పీ ఎస్ మహా సభను జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మాదిగ పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో సమావేశం లో ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎంఎస్పి నూతన మండల కమిటీ సదస్సు ఎన్నుకొని సమావేశానికి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా మాజీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జి నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ సామాజిక ఆర్థిక అసమాన తాలపై భవిష్యత్తు ఉద్యమం జరుగుతుందని సమాజంలో అందరిని కలిపి ఉద్యమాలకు సిద్ధం చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, మహిళా సమాఖ్య మండల కమిటీ, పట్టణ కమిటీల ఎన్నికలు ఎన్నుకోవడం జరిగిందన్నారు. మండల కమిటీ అధ్యక్షులుగా మామిడి అనిల్ మాదిగ, అధికార ప్రతినిధిగా వస్తుపల నరేష్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గురువు విజయ్, ఉపాధ్యక్షులు పత్తేపురం వంశీ మాదిగ, ఎం ఎస్ పి మండల కమిటీ అధ్యక్షులుగా జిట్టా యాదగిరి మాదిగ ,అధికార ప్రతినిధిగా మందుల విజయ్, ప్రధాన కార్యదర్శిగా కూరెల్ల రవి, మహిళా సమాఖ్య అధ్యక్షులు గురుకు సంతోష, అధికార ప్రతినిధిగా దుప్పల్లి సరిత, ప్రధాన కార్యదర్శిగా వేముల భాగ్యమ్మ, విద్యార్థి సమాఖ్య అధ్యక్షులు గాదె మోహన్ ,పట్టణ అధ్యక్షుడు వింజమూర్ నరేష్ ,అధికార ప్రతినిధిగా గట్టు రాజేష్, ప్రధాన కార్యదర్శిగా గట్టు అజయ్ ఎన్నుకున్నారు. మాదిగ ఉద్యోగ సమాఖ్య బాధ్యులుగా వేముల నరసింహ, మేడి రామ లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ బత్తుల మనోజ్, జిల్లా కమిటీ నియోజకవర్గ కమిటీ కి గట్టు రాములు, ఖుషి చంద్రయ్య, తుమ్మలగూడెం యాదయ్య, గట్టు జ్ఞానేశ్వర్, గురుకు యాదగిరి లను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రతినిధులు గద్దం ముత్తమ్మ, కానుకుంట్ల యాదగిరి మాదిగ, ఎల్లయ్య మాదిగ ,వస్తువుల జంగులు, గట్టు శేఖర్ మాదిగ ,గట్టు రాజు, కొంగరి విద్యాసాగర్ ,వేముల గణేష్, పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**ఆలేరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలే సమాజానికి మార్గదర్శకమని శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి అన్నారు. ఆదివారం ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమాన్ని. అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చిలుకు స్వామి మాట్లాడుతూ. అంబేద్కర్ తన జీవితాన్ని సమానత్వం, సామాజిక న్యాయం, విద్య, మానవ హక్కుల సాధనకు అంకితం చేశారని తెలిపారు. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూనే విద్యను ఆయుధంగా చేసుకుని దేశ ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహం కేవలం శిల్పం కాదని, అది సమానత్వం, స్వాభిమానం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. యువత అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని విద్యకు ప్రాధాన్యతనిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. "చదువుకోండి.. సంఘటితంగా ఉండండి.. ఉద్యమించండి" అనే అంబేద్కర్ సందేశం నేటి తరానికి కూడా మార్గదర్శకమని అన్నారు. విగ్రహ నిర్మాణాన్ని నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేసి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎ సి రెడ్డి మంజుల మహేందర్ రెడ్డి, కాంతారావు, పద్మారావు, జూకంటి పాల్, దూసరి మురళి, ఇసాక్, మేకల రమేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పాటిమీది పోచమ్మకు బోనాలు

**మోటకొండూర్, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో ఆదివారం ఆషాఢమాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పాటి మీది పోచమ్మ , గ్రామ దేవతలకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం యువతులు, మహిళలు గ్రామంలో ఊరేగింపుగా బయలుదేరారు. మేళతాళాలు,డప్పు చప్పుళ్లతో మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో గ్రామంలో తిరిగి గ్రామ దేవతలకు అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగాఏదాది ఎల్నినో ప్రభావం వల్ల వర్షాకాలంలో ఆశించిన స్థాయిలో వానలు పడక పోవడంతో రైతన్నలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.సకాలంలో వర్షాలు కురవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారు. ఈ సంవత్సరం లో ఇలాంటి ఇబ్బందులు రైతులు ఎదురుకోకూడదని ఉద్దేశంతో గ్రామ దేవతలకు బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, నాయకులు మహిళలు, గ్రామ ప్రజలు యువతీ, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా రంగంలో విశిష్ట సేవలకు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ కు శిక్షా రత్న పురస్కారం 2026

**సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 06( ప్రభాతవార్త ):**

విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న కాసరబాద గ్రామ నివాసి డా. కొల్లు శ్రీనివాస్‌కు ప్రతిష్ఠాత్మక "శిక్షా రత్న" అవార్డు లభించింది. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని కాన్హా శాంతి వనం వేదికగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో హార్ట్‌ఫుల్‌నెస్ అకాడమీ ఆఫ్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ విశ్వవిద్యాలయం వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి. బాలకిష్టా రెడ్డి మరియు హరి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా. ఎం. నర్సి రెడ్డి సమక్షంలో డా. శ్రీనివాస్ అవార్డును అందుకున్నారు. డా. శ్రీనివాస్ ప్రస్తుతం రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా సేవలందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రత్యేక కృషి చేస్తున్నారు. అలాగే ఏఐ జిల్లా కోఆర్డినేటర్‌గా, ఇన్నోవేటివ్ టీచింగ్ ట్రైనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ తోటి అధ్యాపకులకు ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తున్నారు. అదేవిధంగా విద్యార్థులు మరియు యువతలో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించేందుకు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక బాధ్యతను చాటుతున్నారు.





# సూర్యాపేట వార్త

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరిచే వరకు బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుంది

**నూతనకల్.. సెప్టెంబర్ 06 ప్రభాతవార్త**

..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కనకటి వెంకన్న లు అన్నారు ఆదివారం మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయాల ముందు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్ గ్యారంటీలు 420 హామీలు వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి వెయ్యి రోజులైనా నెరవేర్చకపోగా మాయమాటలు చెబుతూ ప్రజలని మోసం చేస్తున్నారని తెలిపారు రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని తెలిపారు అనంతరం ఆయా గ్రామాలలో ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్ చూడి లింగారెడ్డి జక్కి పరమేష్ సర్పంచులు మహేశ్వరం మల్లికార్జున్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి గుగులోత్ కొటేషన్ నాయక్ జటంగి సరిత నాగలక్ష్మి ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి.

**తిరుమలగిరి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా, వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ సూచనలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై గుప్త వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేయదలచిన నిర్వాహకులు ఆన్‌లైన్ ద్వారా గణేష్ మండపం/వినాయక విగ్రహం ఏర్పాటు మరియు ఊరేగింపుకు సంబంధించిన దరఖాస్తు చేసుకొని, అవసరమైన అన్ని అనుమతులను ముందుగానే పొందాలని ఆయన సూచించారు. అనుమతులు పొందిన అనంతరం మాత్రమే మండపాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన చెప్పారు మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, నిర్వాహకుల వివరాలు, విద్యుత్ సదుపాయం, ఊరేగింపు మార్గం తదితర వివరాలను దరఖాస్తులో సక్రమంగా నమోదు చేసి, సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు పొందాలి. ఆయన తెలిపారు. ముఖ్యంగా గణేష్ మండపాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డీజే నిర్వహించరాదు. అధిక శబ్దంతో సంగీతం నిర్వహించి ప్రజలకు, విద్యార్థులకు, వృద్ధులకు మరియు అనారోగ్యంతో ఉన్న వారికి ఇబ్బంది కలిగించరాదు. లౌడ్‌స్పీకర్ల వినియోగానికి సంబంధించి పోలీసు శాఖ నిర్దేశించిన నిబంధనలు మరియు సమయాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు మండపాల వద్ద ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా, రహదారులను పూర్తిగా ఆక్రమించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ వైరింగ్, మండప నిర్మాణం మరియు అగ్ని ప్రమాదాల నివారణకు సంబంధించి అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలి. వినాయక విగ్రహాల ఊరేగింపు సమయంలో క్రమశిక్షణ పాటిస్తూ, పోలీసు శాఖ సూచించిన మార్గంలో మాత్రమే ఊరేగింపు నిర్వహించాలి. ఎలాంటి వివాదాలకు, రెచ్చగొట్టే చర్యలకు లేదా ఇతరులకు ఇబ్బంది కలిగించే కార్యక్రమాలకు



## అభివృద్ధిని చూసి ఓర్వలేక అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదు.

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 6. ప్రభాతవార్త:.**



సబ్బండ్ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ శాసనసభ్యులపై బారాస నాయకుల అనుచిత వ్యాఖ్యలు త గవని మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత పదే ళ్లుగా అధికారం అనుభవించి దోచుకుని దాచుకోవడానికి అలవాటు పడిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదారి కిషోర్ అధికారం పోయేసరికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఇష్టారీతి న మాట్లాడటం తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో సామాజిక న్యాయ సాధన దిశలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రితో పాటు నలుగురు దళితులకు మంత్రి పదవు లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలుపరిచి కెసిఆర్ ప్రభుత్వం చేసిన అప్పులను తీర్చుకుంటూ సంక్షేమ పథకాలు అమలు ప్రభుత్వం చేస్తుం దన్నారు. ఆయన వెంట నాయకులు కాకునూరి బసవయ్య, బుచ్చిరెడ్డి, దైద సురేష్ తదితరులున్నారు.

## వెయ్యి రోజుల పాలనలో వేల సమస్యలు.ఒక్కటి పరిష్కరించలేదు

**సూర్యాపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని సూర్యాపేట పట్టణ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ విమర్శించారు. 420 హామీలు, ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలను వెయ్యి రోజులైనా అమలు చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనా వైఫల్యాలను ఎండగడుతూ మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన వారం రోజుల నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఆమె పట్టణంలోని గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పార్కులు, పట్టణ ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన పార్కులు, ఓపెన్ జిమ్‌లు నేడు నిర్వహణ లేక చెత్తాచెదారంతో నిండిపోయి శిథిలావస్థకు చేరాయని అన్నారు. నాడు అభివృద్ధికి చిరునామాలుగా ఉన్న పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు నేడు సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని విమర్శించారు. పార్కులపై అధికారుల పర్యవేక్షణ పూర్తిగా కొరవడిందని, ప్రజల కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన పార్కులు ప్రస్తుతం



నిరుపయోగంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వైకుంఠధామాల్లోనూ కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ కూడా అంతంతమాత్రంగానే ఉందని, మురుగు కాలువలను సకాలంలో శుభ్రం చేయకపోవడంతో సమస్యలు తీవ్రమవుతున్నాయని అన్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోయి దోమలు వ్యాప్తి చెందుతున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రతి శుక్రవారం పొడి దినంగా నిర్వహించి సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అధికారులు ఆ విషయాన్ని కూడా విస్మరించారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి పట్టణ పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని, గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించాలని, పార్కులను పరిశుభ్రంగా ఉంచి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని అన్నపూర్ణ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అన్వర్, నయీమ్, భాను, రజిని, లక్ష్మి, బన్ను, నవీన్ తదితరులు

## గణేష్ మండపాల ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

**.సూర్యాపేట, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు, భక్తులు, ప్రజలు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటుకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవడంతో పాటు మండపాల వివరాలను పోలీసులకు తెలియజేయాలని కోరారు. గణేష్ మండపాలను రోడ్లపై ఏర్పాటు చేయవద్దని ఎస్పీ సూచించారు. రోడ్లపై మండపాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో పాటు ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అత్యవసర సేవలు అందించే వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని స్పష్టం చేశారు. మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవడం ద్వారా అక్కడ భద్రతా చర్యలను పోలీసులు పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో పగలు, రాత్రి పోలీసు బీట్లు, గస్తీ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పోలీసుల వద్ద మండపాల వివరాలను నమోదు చేయడం ద్వారా ప్రతి గణపతి విగ్రహానికి ప్రత్యేక సంఖ్య కేటాయిస్తామని పేర్కొన్నారు. విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ఏ రోజు నిమజ్జనం చేసుకోవాలి, ఏ మార్గంలో వెళ్లాలి అనే విషయాలపై పోలీసుల నుంచి అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తామని ఎస్పీ తెలిపారు. ఉత్సవ కమిటీలు పోలీసులతో సమన్వయం చేసుకుని నిబంధనలు పాటిస్తూ భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను నిర్వహించాలని కోరారు. "మీ భద్రత – మా బాధ్యత. పోలీసులతో సహకరించండి.. సురక్షితంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోండి" అని ఎస్పీ నరసింహ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## బోనం ఎత్తిన ఆలగడప.

**మిర్యాలగూడ ,సెప్టెంబర్ 6. ప్రభాతవార్త:.**

శ్రావణమాసం సందర్భంగా గ్రామ దేవతలకు మొక్కులు తీర్చుకునే ప్రజలు అందులో భాగంగానే ఆదివారం మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామంలో బోనం ఎత్తారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయంగా నూతన దుస్తులు ధ రించి ఆనందోత్సవాల మధ్య సంప్రదాయబద్ధంగా డప్పు వాయిద్యాలతో స్థానిక సర్పంచి ఇంద్రపల్లి కుమారి, ఉప సర్పంచ్ అక్బర్ బాషా ఆధ్వర్యంలో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామస్తులు గ్రామ దేవతలను సందర్శించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొని బంధుమిత్రుల రాకతో శోభను సంతరించుకుంది. ముత్యాలమ్మ తల్లి దీవెనలతో గ్రామమంతా పాడిపంటలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖ సౌఖ్యాలతో పిల్లా పాపలు చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. సభ్యులు తేజ తదితరులున్నారు.

## గురువు సేవకు గౌరవం

పరకాల సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త )

విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, పాఠశాల అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తూ సాగిన సేవలకు మండల స్థాయిలో గుర్తింపు లభించింది. పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు దాసరి ధనలక్ష్మి మండల ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికై మండల స్థాయి పురస్కారాన్ని అందుకున్నారు.స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవంలో ధనలక్ష్మిని మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సురేందర్ సన్మానించారు. తమ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు బంగారు స్వామి జిల్లాస్థాయిలో, ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలిగా, ఎంపిక కావడం పట్ల పి ఎం శ్రీధనలక్ష్మి అందించిన సేవలకు గుర్తింపుగానే ఈ పురస్కారం దక్కింది. ఆమెకు అవార్డు లభించడంపై పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నామని సాంబయ్య, చక్రవర్తుల మధు, వి భాస్కర్, ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.

## రాయపర్తి మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా పుల్లూరు దామోదర్ గుప్తా ప్రమాణ స్వీకారం

రాయపర్తి ప్రభాతవార్త సెప్టెంబర్ 6

సేవా దృక్పథం.. సౌమ్య స్వభావం.. కలిసి నడిపించే నాయకత్వం.. ఈ మూడింటి కలయికే పుల్లూరు దామోదర్ గుప్తా.ఈరోజు రాయపర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన దామోదర్ గుప్తా, వైశ్య సమాజంలో ఎంతోకాలంగా తనదైన ముద్ర వేసుకున్న మంచి మనసున్న వ్యక్తి. వైశ్యులు కూడా రాజకీయంగా బలపడాలని, వైశ్య సమాజం దానధర్మాలలో ముందుంటుందని రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్య సంఘం 130 సంవత్సరాల క్రితమే రెండు లక్షల సభ్యత్వాలతో అతిపెద్ద సంఘంగా ఏ మా ఆర్యవైశ్య సంఘానికి కమ్యూనిటీ భవనం నిమిత్తం కేటాయించాలని ఎమ్మెల్యే గారికి విజ్ఞాపన చేశారు.2005 నుండే ప్రజాసేవలోదామోదర్ గుప్తా గారి ప్రస్థానం నిన్న మొన్నటిది కాదు. 2005 సంవత్సరంలోనే సహకార సంఘం డైరెక్టర్ గా పోటీ చేసి తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఫలితం ప్రతికూలమైనా, ఆ ఓటమి ఆయన్ని వెనక్కి లాగలేదు. రాజకీయంగా కాంగ్రెస్ పార్టీలో చురుకుగా ఉంటూనే, సామాజిక సేవను వదలలేదు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ,యశస్విని రెడ్డి పాలకుర్తి

## ఉండ్రుగొండ గుట్టల్లో అర్ధరాత్రి తవ్వకాలు.

సూర్యాపేట సెప్టెంబర్ 06, ప్రభాతవార్త:

చివ్వెంల మండలం, మండల పరిధిలోని ఉండ్రుగొండ గ్రామంలోని గుట్టల్లో శనివారం అర్ధరాత్రి జరిగినట్లు చెబుతున్న తవ్వకాలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. పురాతన చరిత్ర కలిగిన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పరిసర ప్రాంతాల్లో గుప్త నిధుల కోసం కొందరు వ్యక్తులు తవ్వకాలు చేపట్టినట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయంపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కొందరిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్కు తరలించినట్లు విశ్వసనీయ సమాచారం. కాగా, ఈ వ్యవహారం వెనుక ఓ ప్రజాప్రతినిధి హస్తం ఉన్నట్లు స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదుపులోకి తీసుకున్న వారిని కేసు నుంచి తప్పించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు. ఆలయ పరిసరాల్లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరగడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పవిత్రతకు భంగం కలిగించే ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. ఘటనపై పోలీసులు అధికారికంగా వివరాలు వెల్లడించాల్సి ఉంది. తవ్వకాలు ఎవరు చేపట్టారు? వాటి వెనుక అసలు ఉద్దేశం ఏమిటన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## సల్లంగా సూడు పోచమ్మతల్లి

**తెలంగాణా సంస్కృతి, సంప్రదాయాలకు నిలువుటద్దంగ్రామ దేవతలకు బోనాలు సమర్పించిన మహిళలుశివసత్తులు, పోతరాజులతో ఊరేగింపు**

పరకాల సెప్టెంబర్ 6 (ప్రభాత వార్త )

బొట్టునే పెట్టినాము.. బోనమే ఎత్తినాము.. చల్లంగా చూడు పోచమ్మతల్లి అంటూ మహిళలు బోనాలతో అమ్మవారిని దర్శించుకోవడంతో పరకాల పట్టణం పోచమ్మతల్లి బోనాలతో పులకించిపోయింది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలా బోనాల సంబురాలు అంబరాన్ని అంటాయి. జోగినిల, పోతురాజు విన్యాసాలతో కుర్రకారు చిందులేశారు. భాజాభజంత్రీలతో బోనాలు ఊరేగింపు నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయం ఉట్టిపడేలా ఆదివారం పరకాల పట్టణంలో పోచమ్మతల్లి బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు




## చనుపల్లిలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు



అనంతగిరి సెప్టెంబర్ 07 ప్రభాతవార్త:

మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా,భక్తి శ్రద్ధలతో జరిగాయి.ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో మహిళలు సంప్రదాయ దుస్తుల్లో బోనాలతో వచ్చి అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఉదయం నుంచే గ్రామంలోని పోచమ్మ ఆలయాన్ని రంగురంగుల పూలతో,విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.మహిళలు తలపై బోనం ఎత్తుకుని డప్పు వాయిద్యాలు,కోలాటాల నడుమ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు.అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకునారు.గ్రామం సుభిక్షంగా ఉండాలని,పంటలు బాగా పండాలని,ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు,కుంకుమార్చనలు నిర్వహించారు.భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు.బోనాల పండుగ ప్రజలలో ఐక్యతను,భక్తి భావాన్ని పెంపొందిస్తుందని తెలిపారు.ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,కాంగ్రెస్ నాయకులు,మహిళలు,యువకులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు బైకులు డీ వ్యక్తి దుర్మరణం

మునగాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :

రెండు బైక్లు ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నేలమర్రి గ్రామానికి చెందిన జడిగలమంగయ్య( 38 ) తన బైక్ పై నారాయణగూడ రోడ్డు నుండి మునగాల వైపు వస్తుండగా ఇదే క్రమంలో మునగాల నుండి నారాయణగూడ వైపు వెళ్తున్న నారాయణ గూడెం గ్రామానికి చెందిన మిట్టగలుపుల మధు బైకు ఎదురెదురుగా ఢీకొనడం తో తీవ్ర గాయాలకు గురైనట్లు తెలిపారు. క్షతగాత్రుడు జడగల మంగయ్యను కోదాడ హాస్పిటల్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ప్రమాదం లో మిట్టగనుపుల మధు కాళ్లకు తీవ్ర గాయాలైనట్లు తెలిసింది. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ప్రమాద వివరాలు సేకరిస్తున్నారు.

# కరువు నీడలో వినాయక ఉత్సవాలు..

**చెరువులు, కుంటల్లో నీటి జాడలేవి?**
**వినాయక చవితికి తప్పని ఎల్ నినో ఎఫెక్ట్**
**చిన్న విగ్రహాలకే ప్రాధాన్యం**
**ఉత్సవ కమిటీల ముందున్న గణనాథుల నిమజ్జనం సవాల్**

( పరకాల ప్రభాత వార్త )

ఎల్ నినో ప్రభావం ఈసారి వ్యవసాయాన్నే కాదు.. వినాయక చవితి ఉత్సవాలనూ వెంటాడుతోంది. ఇప్పటికే వర్షాభావ పరిస్థితులతో పరకాల డివిజన్ వ్యాప్తంగా పంటలు ఎండిపోతుండగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెరువులు, కుంటలు, వాగులు, వంకలు నీటి జాడ లేక వెలవెలబోతుండగా, ఇప్పుడు గణేష్ నిమజ్జనం ఎలా నిర్వహించాలనే ప్రశ్న అధికార యంత్రాంగం, ఉత్సవ కమిటీల ముందున్న ప్రధాన సవాల్ గా మారింది.ప్రతి ఏడాది పరకాల పట్టణంలో వందకు పైగా వినాయక విగ్రహాలను ప్రతిష్టిస్తారు. చిన్న, పెద్ద విగ్రహాలను చలివాగు వద్ద నిమజ్జనం చేస్తుంటారు. అయితే ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా కనిపిస్తోంది.

**ఎండిపోయిన చలివాగు.**

.. గత కొన్నేళ్లలో ఎన్నడూ లేని విధంగా చలివాగు లో నీటి ప్రవాహం దాదాపు కనిపించకుండా పోయింది. దీంతో పట్టణంలోని ప్రధాన నిమజ్జన కేంద్రం నీటి కొరతను ఎదుర్కొంటున్నాయి.సాధారణంగా నిమజ్జన రోజున వందలాది మంది భక్తులు, వందలాది వాహనాలు పాల్గొంటాయి. పెద్ద విగ్రహాలను వాగులో కి తరలించడం కోసం తగినంత నీటి మట్టం అవసరం. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి లేకపోవడంతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై చర్చ జరుగుతోంది.

**చిన్న విగ్రహాలకే ప్రాధాన్యం:**

నీటి కొరత దృష్ట్యా ఈసారిభారీ విగ్రహాల కంటే చిన్న పరిమాణంలోని విగ్రహాలను ప్రతిష్టించాలని ప్రజలకు సూచిస్తున్నారు. పర్యావరణహిత మట్టి విగ్రహాలను ప్రోత్సహించడమే కాకుండా, కృత్రిమ నిమజ్జన కుంటల ఏర్పాటుపైనా అధికారులు దృష్టి సారిస్తున్నారు. వినాయక ఉత్సవ కమిటీలకు కూడా నిమజ్జన ఏర్పాట్లపై ముందుగానే సూచనలు జారీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా పట్టణ పరిధిలో ఎక్కువ విగ్రహాలు ఉండేప్రాంతాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు.

**పట్టణానికే కాదు.. గ్రామాలకూ కష్టాలే..!**

పరకాల పట్టణమే కాకుండా శాయంపేట, ఆత్మకూరు దామెర,నడికూడ వంటి ప్రాంతాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఇటీవల గ్రామీణ ప్రాంతాల్లో కూడా వినాయక ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా మారింది. తొమ్మిది రోజులు విగ్రహాలను ఉంచి ఘనంగా నిమజ్జనం చేస్తుంటారు.అయితే ఈసారి గ్రామాల్లోని చెరువులు, కుంటలు పూర్తిగా ఎండిపోవడంతో నిమజ్జనానికి అనువైన ప్రదేశాలు కనిపించడం లేదు. కొన్ని గ్రామాల్లో బోర్లు, వ్యవసాయ కుంటలు లేదా తాత్కాలిక ట్యాంకులలో నిమజ్జనం నిర్వహించే అవకాశాలను పరిశీలిస్తున్నారు.

**కరవు తీవ్రతకు మరో నిదర్శనం:**

వ్యవసాయానికి నీరులేదు.. పశువులకు మేత లేదు... ప్రజలకు తాగునీరు కరువైంది.. ఇప్పుడు దేవుడి నిమజ్జనానికీ నీరు వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకప్పుడు సెప్టెంబర్ నాటికి నిండుగా కనిపించే చెరువులు, ప్రవహించే కాలువలు, కళకళలాడే వాగులు ఇప్పుడు వెలవెలబోతుండటం డివిజన్ లో నెలకొన్న కరవు తీవ్రతకు అద్దం పడుతోంది. వినాయక చవితి వేడుకలు ప్రారంభమవుతున్న వేళ నిమజ్జనం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం అధికార యంత్రాంగానికి పెద్ద సవాల్ గా మారింది. నీటి కొరత మధ్య భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా, పర్యావరణానికి హాని కలగకుండా నిమజ్జన కార్యక్రమాలను నిర్వహించేందుకు అధికారులు, ఉత్సవ కమిటీలు, ప్రజలు సమన్వయంతో ముందుకు రావాల్సిన అవసరం ఏర్పడింది.

## ముత్యాలమ్మ దయతో అందరూ సుభిక్షంగా ఉండాలి

### మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 06, ప్రభాత వార్త :** అమ్మలను కన్న అమ్మ గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లి దయతో అందరూ సంతోషంగా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నానని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలోని ముత్యాలమ్మ తల్లి జాతరలో గ్రామదేవత అమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంత రం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండేలా, రైతులకు పంటలు మంచిగా పండేలా ఆశీర్వదించా లని కోరినట్లు తెలిపారు. నియోజక వర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న విషయం ప్రజలందరూ గమనించా లని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ వెన్నుదన్ను గా నిలవాల ని కోరారు. జాతరకు వచ్చిన భక్తులకు జాతరకు వచ్చిన భక్తులకు దేవస్థాన కమిటీ నిర్వాహకులకు ఈ సందర్భం గా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గెల్లి రవి, ఐ ఎన్ టి యూ సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, గ్రంథాలయ చైర్మన్ బచ్చు రామారావు, కౌన్సిలర్లు కోతి సంపత్ రెడ్డి, తండు ప్రసాద్, పులిచింతల వెంకటరెడ్డి సులువ చంద్రశేఖర్, దేవరం అనిత ప్రభాకర్ రెడ్డి, దేవాలయ కమిటీ నిర్వాహకులు గుండా రమేష్ వేముల నరస య్య, పులిచింతల సురేష్ రెడ్డి పాల్గొన్నారు

## ఓ బి సి మోర్చా బలోపేతానికి కృషి

### ఓబీసీ జిల్లా మోర్చా ప్రధాన కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణ



**నేరేడుచర్ల సెప్టెంబర్ 7ప్రభాతవార్త** బిజెపి ఓబీసీ జిల్లా మోర్చా బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు, ఆయన ఆదివారం ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పజెప్పినందుకు జిల్లా బిజెపి అధ్యక్షురాలు జిల్లా శ్రీలత రెడ్డిని శాలువాతో జ్ఞాపకతో సన్మానించిన సందర్భంగా మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఓబీసీ మోర్చాను మరింత బలోపేతం చేసి పార్టీ సిద్ధాంతాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అంకితభావంతో పనిచేస్తానని అన్నారుఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి తాళ్ల నరేందర్ రెడ్డి, నేరేడుచర్ల పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సోమయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు ఆకుల జగతయ్య బిజెపి నాయకులు బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గంటవారిగూడెంలో సాంప్రదాయ సిద్ధంగా బోనాల పండుగ

**నేరేడుచర్లసెప్టెంబర్ 6 ప్రభాతవార్త** నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామ పంచాయతీ పరిధిలోని గంటవారిగూడెంలో ఆదివారం ముత్యాలమ్మ కు అత్యంత సాంప్రదాయ సిద్ధంగాభక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. మహిళలు వేకువజామునే తలంటు స్నానమాచరించి ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యంను కొత్త కుండలో ఉంచి బోనం నెత్తిన ఎత్తుకొని గ్రామ దేవత వద్దకు మేళతాళాలనడమన్నృత్యాలతోపెద్ద ఎత్తున ఊరేగింపుగా వెళ్లి మొక్కలు చెల్లించుకున్నారు, ఈకార్యక్రమంలో గంట శ్రీనివాస్ మూర్తి, బండ్ల శ్రీనివాస్, తోట శ్రీనివాస్, రావుల సత్యం, రామకృష్ణ, ఆకులజగతయ్య, కొండయ్య, సుధాకర్, మదనచారి, వీరందర్, నరేశ్, అత్యధిక సంఖ్యలోమహిళా భక్తులు పాల్గొన్నారు

# రహదారులే అభివృద్ధికి మూలాలు

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
### ఏడు కోట్ల 20 లక్షలతో
### బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన
### గ్రామీణ రహదారులకు
### అధిక ప్రాధాన్యత
### ఇంటిగ్రేటెడ్ పాఠశాల
### పనులు వేగవంతం చేయాలి





**గరిడేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** రహదారులే పల్లెల అభివృద్ధికి మూలాలని గ్రామాలకు వెళ్లే అటువంటి రహదారుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో బొలిశెట్టి వారి గూడెం గ్రామానికి 7 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు ఆదివారం ఆయన శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఆయా గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం కలిగి ఉండాలని తెలిపారు. మెరుగైన రహదారి సౌకర్యం ఉన్న గ్రామాలన్నీ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని తెలిపారు. గడ్డిపల్లి స్మశాన వాటిక నుంచి కొనాయిగూడెం గ్రామం మీదుగా బొలిశెట్టి వారి గూడెం వరకు ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే ఈ గ్రామాలు అభివృద్ధి చెందు తాయని తెలిపారు. మార్మూల పల్లెలుగా గుర్తించబడిన ఈ గ్రామాలకు సరైన రహదారి సౌకర్యం లేక ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఇబ్బందులు పడు తున్నారని, ప్రజల ఇబ్బందులను గుర్తించి ఈ గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యాన్ని కల్పించేందుకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటించి బీటీ రోడ్డును నిర్మించాలని, నాణ్యతలో రాజీ పడవద్దని ఆయన అధికరణ ఆదేశించారు. త్వరితగతన బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకు రావాలని ఆయన అధికారులను సూచించారు. అనంతరం గడ్డిపల్లి గ్రామ శివారులో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ను అధికారులను ఆయన ఆదేశించారు. నిర్మాణ పనుల్లో జాప్యం ఉండకూడదని కోరారు. నిధులు సిద్ధంగా ఉన్నాయని అధికారులు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనుల్లో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను జరుగుతున్న పనులపై మంత్రి ఉత్తమ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఏదైనా ఇబ్బందులు తలెత్తినప్పుడు తన దృష్టికి తీసుకురావాలని సమస్యలు వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పైడిమర్రి రంగనాథ్, గోపాల్, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, నాయకులు జు సత్యనారాయణ, మూలగుండ్ల సీతారాంరెడ్డి, ఆరే కృష్ణారెడ్డి, కటకం రమేష్, ఆరెపురి నారాయణ, చింతకాయల సైదులు, తాసిల్దార్ స్రవంతి, సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు, హుజుర్నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి నేరేడుచర్ల ఎస్ఐలు శ్రీకాంత్ గౌడ్, గోపాల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రికుంట బ్రిడ్జిపై నిలిచిపోయిన లారీ

### తప్పిన ప్రమాదం
### గంటసేపు ఇరువైపులా ట్రాఫిక్ జామ్
### మంత్రి కార్యక్రమానికి
### ఆశ్రయించిన కాంగ్రెస్ నాయకులు



**గరిడేపల్లి, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :** గరిడేపల్లి మండలం మర్రికుంట గ్రామం వద్ద సాగర్ ఎడమ ప్రధాన కాలపై ఉన్న బ్రిడ్జిపై ఆదివారం ఒక లారీ కింగ్ పిన్ విరిగిపోవడంతో వంతెన మధ్యలో నిలిచిపోయింది. దీంతో సుమారు గంటసేపు ఇరువైపులా ట్రాఫిక్ జామ్ అయింది. లారీ వంతెన మీదికి రాగానే అకస్మాత్తుగా ముందు చక్రాలకు సంబంధించిన కింగ్ పిన్ విరిగిపోవడంతో ఒక్కసారిగా లారీ వంతెన గోడ వైపుకు దూసుకు వచ్చింది. డ్రైవర్ అప్రమత్తతో లారీ నిలిచిపోయింది. లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. లారీ ఆగిన సమయంలో సాగర్ ఎడమ ప్రధాన కాలవలో నీటి ప్రవాహం జరుగుతుంది. ఏమాత్రం ఏమరపాటుగా డ్రైవర్ ఉన్నా లారీ కాలవలోకి పడి పెద్ద ప్రమాదమే జరిగి ఉండేది. లారీ వంతెన మధ్యలో నిలిచిపోవడంతో ఇరువైపులా పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. ఇదే సమయంలో గడ్డిపల్లిలో రాష్ట్ర మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కార్యక్రమం ఉండడంతో నాయకులు, కార్యకర్తలు అధికారులు ఈ రహదారి గుండానే చేరుకోవాల్సి ఉంది. అధికారులు కొంతమంది ప్రజాప్రతినిధుల కార్లు మరికుంట వద్ద వంతెన పై లారీ నిలిచి పోవడం రాకపోకలు నిలిచి పోవడంతో ఇబ్బంది పడ్డారు. మంత్రి కార్యక్రమానికి ఆలస్య మవుతుందని ఉద్దేశంతో తమ వాహనాలను అక్కడనే వదిలేసి వంతెన దాటి అక్కడ ఉన్న ఆటోలో ఎక్కి మంత్రి గారి కార్యక్రమానికి వెళ్లారు. సమయానికి మంత్రి కార్యక్రమానికి చేరుకోవాలనే ఉద్దేశంతో మాజీ ఎంపీపీ పైడిమర్ రంగనాథ్, మాజీ జెడ్పిటిసి పెండింగ్ శ్రీనివాస్ గౌడ్, పాలక వీడు మాజీ ఎంపీపీ బుక్య గోపాల్ తో పాటు కల్మలతండ ఇతర గ్రామాల సర్పంచులు నాయకులు ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గంటసేపు అనంతరం వంతెనపైన ఉన్న లారీని అడ్డు తొలగించడంతో వాహనాలు రాకపోకలు కొనసాగాయి.

## బోనం ఎత్తిన హుజూర్ నగర్

### ఘనంగా ప్రారంభమైన ముత్యాలమ్మ జాతర
### భక్తుల నడుమ అంగరంగ వైభవంగా కొనసాగిన జాతర

**హుజూర్ నగర్ టౌన్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:** హుజూర్ నగర్ పట్టణంలో మూడు రోజులపాటు జరిగే ముత్యాలమ్మ గ్రామ దేవత జాతర మొదటి రోజు ఆదివారం అంగరంగ వైభవంగా మొదలైంది. పట్టణంలోని ఊర చెరువులో ఉన్న పెద్ద ముత్యాలమ్మ తల్లి జాతర లో తెల్లవారుజా ము నుంచే పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి బోనాలు సమర్పించడమే కాకుండా మేకలు కోళ్ల బలిచ్చి పాడి పంట బాగుండేలా, అందరికీ ఆరోగ్యం ఐశ్వర్యం ప్రాప్తించేలా దీవించాలని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పట్టణానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున మహిళలు తరలివచ్చి పూజలు నిర్వహించి గ్రామదేవత కటాక్షం చూపాలని కోరుకున్నారు. ఓజో ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయ కులు పిల్లుట్ల రఘు, మున్సిపల్ చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జునరావు పలువురు కౌన్సిలర్లు జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవస్థాన కమిటీ సభ్యు లు వేముల నరసయ్య గుండా రమేష్ పులిచింత ల సురేష్ రెడ్డి, పొనుగు పాటి అశోక్, సిరికొండ శ్రీనివాస్, శీలం శ్రీను, సైదులు, అరవింద రెడ్డి తదితరులు పాల్గొ న్నారు



## కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కన్నీళ్లే

**బీబీనగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవా**

కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసి, రాష్ట్రాన్ని అభివృద్ధి నుంచి వెనక్కి నెట్టిందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల ముందు హామీల వర్షం కురిపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు ప్రజా సమస్యలను పట్టించుకోకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. కాలుష్యం కారణంగా చేపలు, ఇతర జలచరాలు మృత్యువాత పడుతున్నా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పట్టణంలో అనేక ప్రాంతాల్లో వీధిదీపాలు సక్రమంగా లేక ప్రజలు రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నారని, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి సమస్యలు పేరుకుపోతున్నాయని, వాటరు టాంకరు నడవడములేదు, విమర్శించారు. గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయకుండా స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. నిధులు లేక గ్రామాల్లో కనీస అభివృద్ధి పనులు కూడా చేపట్టలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచార ఆర్భాటానికే పరిమితమైందని, ప్రజల కష్టాలు మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెయ్యి రోజులు గడిచినా ప్రజల



జీవితాల్లో మార్పు కనిపించకపోగా సమస్యలు మరింత పెరిగాయని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల తరఫున బీఆర్ఎస్ మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, మాజీ మండల రైతు బంధు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాసులు, చింతల సుదర్శన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మల్లగారి శ్రీనివాస్ గుప్తా, పిట్టల అశోక్, ఆల్వ మోహన్ రెడ్డి, చీర ఐలయ్య, జక్కి నగేష్, కొమురె శ్రీకాంత్, బద్దం బిక్షపతి, నకిర్త గణేష్, దేవరుప్పుల పృథ్వి, దేవరకొండ శ్రీనివాస్, ఎండి మున్నా తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన అన్నదాతలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, ప్రభాతవార్త:**

పొలంలో పంట.. చేతిలో పెట్టుబడి.. కళ్లముందే ఎండిపోతున్న వరి.. అయినా కరెంట్ మాత్రం కనిపించకపోవడంతో అన్నదాతల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. బోర్లకు విద్యుత్ సరఫరా సక్రమంగా లేక నీరు అందక పంటలు వాడిపోతుండటంతో రైతులు ఇక పొలాల్లో ఎదురుచూడలేదు.. ఏకంగా రోడ్డెక్కారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి వద్ద రైతులు చేపట్టిన రాస్తారోకోతో భువనగిరి, చిట్యాల ప్రధాన రహదారి దద్దరిల్లింది. వందలాది వాహనాలు నిలిచిపోవడంతో రహదారిపై తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కష్టపడి సాగు చేస్తే, కరెంట్ లేక పంటను కళ్ల ముందే ఎండబెట్టాలా? అంటూ రైతులు ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి 12 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాల్సిందేనని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గంటల తరబడి విద్యుత్ కోసం ఎదురు చూస్తున్నా సరైన సమయంలో సరఫరా కావడం లేదని, విద్యుత్ కోతల కారణంగా బోర్లు పనిచేయక పొలాలకు నీరు అందడం లేదని రైతులు వాపోయారు. వరి పంట కీలక దశలో ఉన్న సమయంలో నీటి తడులు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని



రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సాగు కోసం వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని, ఇప్పుడు విద్యుత్ సమస్య కారణంగా పంట దెబ్బతింటే తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. పంటను కాపాడాల్సిన విద్యుత్ సరఫరానే తమ పాలిట శాపంగా మారిందంటూ మండిపడ్డారు. రైతుల ఆందోళన క్రమంగా తీవ్ర రూపం దాల్చింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం డౌన్ డౌన్ అంటూ రైతులు పెద్దఎత్తున నినదించారు. దీంతో నాగిరెడ్డిపల్లి వద్ద పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. రహదారిపై బైఠాయించిన రైతులతో భువనగిరి, చిట్యాల మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. రహదారికి ఇరువైపులా వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## ఎదురెదురుగా లారీ-డీసీఎం ఢీ.

**భువనగిరి (మోత్కూరు) బ్యూరో ప్రభాతవార్త:**



మోత్కూరు మండలంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. దత్తప్పగూడెంఅనాజిపురం గ్రామాల మధ్య గౌరెల్లి–భద్రాచలం 930పీ ప్రధాన రహదారిపై లారీ, డీసీఎం వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాల డ్రైవర్లు తీవ్రంగా గాయపడి క్యాబిన్లలో చిక్కుకుపోవడంతో పరిస్థితి విషమంగా మారింది. ప్రమాద తీవ్రతకు రెండు వాహనాల ముందు భాగాలు నుజ్జునుజ్జు కావడంతో డ్రైవర్లను బయటకు తీసేందుకు స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది, స్థానికులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. క్యాబిన్లలో ఇరుక్కుపోయిన డ్రైవర్లను బయటకు తీసేందుకు జేసీబీ, మరో టిప్పర్ లారీ సహాయంతో ఢీకొన్న వాహనాలను వేరు చేసే ప్రయత్నం చేశారు. వాహనాలు బలంగా ఢీకొనడంతో క్యాబిన్లు తీవ్రంగా దెబ్బతినగా, లోపల చిక్కుకున్న డ్రైవర్లను బయటకు తీసేందుకు సహాయక చర్యలు గంటకు పైగా కొనసాగాయి. తొలుత లారీ డ్రైవర్ డోల రత్నం (మణుగూరు)ను తీవ్రంగా శ్రమించి క్యాబిన్ నుంచి బయటకు తీశారు. అనంతరం అతడిని 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. మరోవైపు డీసీఎం డ్రైవర్ అభిషేక్ కుమార్ క్యాబిన్‌లో పూర్తిగా ఇరుక్కుపోవడంతో అతడిని బయటకు తీయడం మరింత కష్టతరంగా మారింది. తీవ్ర గాయాలతో అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు స్థానికులు తెలిపారు. చివరకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమించి అభిషేక్ కుమార్‌ను కూడా క్యాబిన్ నుంచి సురక్షి తంగా బయటకు తీసి 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు.

## ప్రజల సమస్యలు పట్టించుకోని పాలకవర్గం

**బీబీనగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**



పడమటి సోమవారం గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో వాటర్ ట్యాంకులు శుభ్రత లేని కారణంగా పిల్లలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రజలు తెలిపినట్లు మాజీ జెడ్పిటిసి సంధి గారి బసవయ్య తెలిపారు. బిసి కాలనీలో ఇండ్లకు డ్రైనేజ్ సరిగా లేకపోవడంతో డ్రైనేజ్ నీరు రోడ్లమీద చేరుతున్నట్లు ప్రజలు తెలిపినట్లు చెప్పారు. గ్రామంలోని ప్రతి వీధిలో రోడ్ల వెంట చెత్తాచెదారం చెట్లు మొలచి ఇళ్ళలోకి విషపూరిత పాములు, తేళ్ల వస్తున్నాయని దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే గ్రామపంచాయతీ ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ మాజీ చైర్మన్ లు ఆల్వ వీరారెడ్డి, యర్రబోతు శ్రీనివాస్, నాయకులు దాసరి బస్వయ్య, ఎర్రుల రవీందర్, ఆలేటి బలరాం, ఆలేటి రాంకొండల్, ఎలిమినేటి కిషోర్ రెడ్డి, ఎర్రుల పరమేష్, బుర్రి బిక్షపతి, బొమ్మగోని లక్ష్మణ్, గండు రాజు, సందిగారి చందు, లింగం, జేమ్మిగారి చంటి, సంతోష్, పాల్గొన్నారు.

## 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం



**చిలుకూరు, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త**

:200 కోట్ల రూపాయలతో ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం పనులు చేస్తున్నట్లు నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు, ఆదివారం కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాలలో విస్తృతంగా పర్యటనలో భాగంగా చిలుకూరు మండలంలోని సీతారామపురం గుట్టల్లో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గంలను అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్, ఎస్పీ నరసింహా, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి పింద్రాతి హనుమంతరావు, నాయకులు ఎడవెల్లి పుల్లారావు, ఎస్. కె సొందుమియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నదీ జలాల తెలంగాణ వాటా పంపిణీ లో రాజీలేని పోరాటం చేస్తా

**మునగాల, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త :**

నదీ జలాల వాటా పంపిణీ లో తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా ప్రకారం నీటిని దక్కించుకునేందుకు రాజీలేని పోరాటం చేస్తానని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఆకు పాముల, కృష్ణా నగర్ గ్రామాల లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆదివారం ఆయన పరిశీలించి సంబంధిత అధికారులతో శాఖపరమైన సమీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆకుపాముల గ్రామం లో జాతీయ రహదారి వెంబడి పది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే ప్రతిభా ఆధారిత కేంద్ర పనులను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల 8 నెలల కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో ఉన్న నది జలాల విషయంలో కృష్ణా, గోదావరి నదుల నీటి పంపిణీల అంశాలలో తెలంగాణకు అన్యాయం జరగకుండా రాజీలేని పోరాటాన్ని చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాదుల, మేడిగడ్డ, నెట్టెంపాడు, బీమా లాంటి ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టి వాటిని పూర్తి చేసి రైతాంగానికి సాగునీటిని అందించామని, తెలిపారు .భారతదేశం లో నే వ్యవసాయ రంగం లో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పరంగా ప్రథమ స్థానంలో ఉందని గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ కాలంలో నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ అనంతరం దాని పరిస్థితి ఏ విధంగా ఉందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆయన అన్నారుబి ఆర్ ఎస్ ప్రభుత్వం మాటల గారడీలతో నిర్మాణాలు చేపట్టి ప్రజలను మోసం చేసిందని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ఇది ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. యావత్ భారతదేశం మొత్తంలో తెలంగాణ రాష్ట్రంలో

## సంత్ సేవాలాల్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**బీబీనగర్, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త:**

గుర్రాల దండి గ్రామ పరిధిలో గల సేవాలాల్ గుట్టపైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణ పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగల్ రెడ్డి శంకుస్థాపన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచ్ గోపి నాయక్, నాయకులు సతీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.